


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు 16


మహిళలకు ఇబ్బందులు లేకుండా

# బతుకమ్మ ఏర్పాట్లు చేయాలి

**జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్‌పల్లి మేజర్ న్యూస్ : భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను పూజించే సంప్రదాయం వందల సంవత్సరాలుగా కొనసాగుతోందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం రంగధాముని చెరువు (ఐ.డి.ఎల్.) బతుకమ్మ పనులు పరిశీలించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సంబంధిత అధికారులతో కలిసి బతకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూకట్ పల్లిలో అమావాస్య ముందు రోజు నుంచే బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతా యన్నారు. గతంలో బతుకమ్మలను మురికి నీటిలో వేసేవారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేకంగా మంచినీటితో కోనేరులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు మహిళకు చీరలు పంపిణీ చేసేవాళ్లం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి చీరలు ఇవ్వడం మానేశారు అని విమర్శించారు. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఐడిఎల్ చెరువు, బొయిని చెరువు ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పండుగ రోజున విద్యుత్ దీపాలతో అలంక రించాలని సూచించారు. కోనేరుల్లో మంచి నీటిని నింపాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు , వెంకటేష్, ప్రభాకర్ గౌడ్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో....ఉచిత రక్త దాన,

# నేత్ర, దంత చికిత్స శిబిరం

- సేవా కార్యక్రమాలను ముమ్మరం చేయాలి
- అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం అందించాలి : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన%శీ% పుర స్కరించుకొని బీజేపీ కేం ద్ర, రాష్ట్ర పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు సేవా పక్షం 2025 మేడ్చల్ మల్కాజిగిరి (అర్బన్) జిల్లా కన్వీ నర్ సందిళ్ళ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్ర వారం నేరేడ్ మెట్ సాయినగర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఉచిత రక్త దాన, నేత్ర, దంత చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

మిగతా 2లో

# జలవిహార్‌లో ముగిసిన రెండు రోజుల ట్రాఫిక్ సమ్మిట్–2025 వేడుకలు

**ప్రారంభోత్సవ వేడుకలను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్**






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ,హైదరాబాద్ సిటీ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నెక్లేస్ రోడ్డులోగల జలవిహార్‌లో గురువారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షతన ప్రారంభం అయిన రెండు రోజుల ట్రాఫిక్ సమ్మిట్ –2025 వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ ప్రారంభోత్సవ వేడుక లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి,లాంఛనంగా ట్రాఫిక్ సమ్మిట్ –2025 వేడుకలను ప్రారంభించారు. ఈ సమ్మిట్ వేడుకల్లో పాలసీ మేకర్లు,పరిశ్రమ ప్రముఖులు,ట్రాఫిక్ నిపుణులు,ఏమ్మెల్యేలు, విద్యావేత్తలు,పౌరులు పాల్గొని, నగర రవాణా,రోడ్డు భద్రతకు సంబంధించిన సవాళ్లు- పరిష్కారాలపై ప్రత్యేకంగా చర్చించారు. సమ్మిట్ ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ మాట్లాడుతూ రోడ్డు భద్రతకు భావోద్వేగ అనుబంధం ఉంటుందని,పిల్లలు సురక్షితంగా ఇంటికి చేరడం రోగులు,సమాయానికి ఆసుపత్రికి వెళ్ళడం,పౌరులు ఏలాంటి వత్తిడి లేకుండా ప్రయాణించడం ఇవే రోడ్డు భద్రతకు ఇదే అసలైన లక్ష్యాలన్నారు. ప్రభుత్వ భాగస్వామిగా హెచ్.సి.ఎస్.సి. చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని, వీరు ఇతర నగరాలకుకూడా ఆదర్శంగా నిలిచారన్నారు. కార్పొరేట్లు, విద్యా సంస్థలు, శాసన సభ్యులు,కల్సి ధీర్ఘకాలిక పరిష్కారాల గురించి ఈ సమ్మిట్‌లో చర్చించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఈ సమ్మిట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హిరో కిరణ్ మాట్లాడుతూ తన అన్నా రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని, అప్పటివరకు తాను ఏలాంటి సిరియస్‌నెస్‌లేనివిధంగా చాలా మారిపోయానని,అప్పట్లో తాను ట్రాఫిక్ రూల్స్‌కూడా పాటించేవాడినికాదన్నారు. ఆ ఒక్క రోడ్డు ప్రమాదంవల్ల తాను ఎంతో మారిపోయానని, ఇంటికి క్షేమంగా వెళ్ళాలి,నాకంటూ కుటుంబం ఉంది,తన కుటుంబానికి నా అవసరం ఎంతో ఉందంని ఆలోచిస్తూ కారు స్టీరింగ్ పట్టుకుంటానని ఆయన తెలిపారు. యువకులు ఏక్కువగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించరని,వారి సరదాకోసం,వినోదంకోసం ఇతరుల ప్రాణాలను బలితీసుకోవద్దన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ నగరంలో

మిగతా 2లో

# లంబాడీల ఆత్మ గౌరవ సభ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఈరోజు ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ సభను నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ కలిసి జీవిస్తున్నా లంబాడి తెగకు మిగతా తెగలకు చిచ్చు పెట్టాలని చూస్తున్న కొంతమంది కార్పోరేట్ శక్తులు వాళ్ళ వెనుక ఉన్న రాజకీయ నాయకుల కుట్రలను మిగతా తెగలు అర్థం చేసుకోవాలని, వాటిని తిప్పి కొట్టాలని కోరడం జరిగింది, కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కుట్ర చేస్తున్నారని, రాజ్యాంగబద్ధంగా, పార్లమెంట్ ప్రక్రియలో భాగంగా లంబాడీలను ఏరియా రిమూవల్ రిస్ట్రిక్షన్ యాక్ట్ 108/1976 ద్వారా జాబితాలో చేర్చడం జరిగిందని, స్వాతంత్ర్యం రాకముందే లంబాడి బంజారా ప్రజలను గిరిజన తెగలుగా గుర్తించారని, నిజాం కాలంలోనే చేసిన జనగణాలలో లంబాడీలను గిరిజనులుగా గుర్తించిన వాస్తవాలని తెలుసుకోవాలని,చరిత్ర తెలియకుండా కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని ఇలాంటివి మానుకోవాలని హెచ్చరించారు, ఈ సభలో తీర్మానాలను చేయడం జరిగింది వాటిలో 1.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి తండాకు లంబాడీ ప్రజలను చైతన్యం చేయడానికి బస్సు యాత్ర చేయబోతున్నాం. 2.రాష్ట్ర కేబినెట్లో లంబాడి ప్రజాప్రతినిధులకు మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని కోరడం జరిగింది. 3. రాష్ట్ర ప్రభుత్వం పెద్దన పాత్ర వహించి లంబాడి మరియు ఇతర తెగలకు మధ్యన జరుగుతున్న దానిని వెంటనే ఇరుపక్షాలను కూర్చోబెట్టి మాట్లాడి కోరడం జరిగింది. 4. రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడి ప్రాణాలను అర్పించిన జాటోత్ టాను నాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద పెట్టాలని తీర్మానించడం జరిగింది.5. రాబోయే రోజుల్లో లంబాడీ గిరిజన హక్కుల కోసం హైదరాబాద్ కేంద్రంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్, అమర్ సింగ్, మాజీ ఎంపీలు ప్రొ.సీతారాం నాయక్, కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, తెగ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, సభ సమన్వయకర్తలు కరాటే రాజు నాయక్, నెహ్రూ నాయక్,సంపత్ నాయక్, శరత్ నాయక్,రవీందర్ నాయక్,సుబ్బు నాయక్, నాము నాయక్, అశోక్ నాయక్, విజయేందర్ నాయక్, సురేష్ నాయక్, భీమ్రావు నాయక్, మహేష్ నాయక్,రమేష్ రాథోడ్ ,సురేందర్ మరియు మాజీ ట్రైకర్ చైర్మన్ రామచంద్రనాయక్, మాజీ జీసిసి చైర్మన్ వల్యా నాయక్, ప్రజాసంఘాల నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్, ఎల్జేఏసీ కన్వీనర్ జైసింగ్ రాథోడ్, టీచర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణ్ నాయక్, హరికిషన్ నాయక్, మరియు తెలంగాణ 33 జిల్లాల ఉద్యోగ, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా రామ్‌చరణ్




అమీర్ పేట,మేజర్ న్యూస్:దేశంలో తొలిసారిగా జరగనున్న ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) కోసం గ్లోబల్ ఐకాన్, ప్రముఖ నటుడు రామ్‌చరణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఏఐ) గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఏఐ అధ్యక్షుడు అర్జున్ ముండా మాట్లాడుతూ ఈ లీగ్ ఢిల్లీలోని యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అక్టోబర్ 2వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనుందని తెలిపారు. ఫ్రాంచైజ్ ఆధారితంగా నిర్వహించనున్న ఈ టోర్నీలో భారతీయ పురుష, మహిళా ఆర్చర్లతో పాటు విదేశీ ఆర్చర్లు కూడా పాల్గొంటారన్నారు.దేశీయ ఆర్చరీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చేందుకు, భారత ఒలింపిక్ కదలికను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ లీగ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ లీగ్‌లో మొత్తం ఆరు ఫ్రాంచైజీలు పాల్గొననుండగా,వాటిలో 36 మంది భారత అగ్రశ్రేణి ఆర్చర్లతో పాటు 12 మంది అంతర్జాతీయ ఆర్చర్లు పోటీపడనున్నారని పేర్కొన్నారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ టోర్నీని రాత్రిపూట లైట్ల వెలుతురులో డైనమిక్ ఫార్మాట్‌లో రికర్వ్,కాంపౌండ్ విభాగాల్లో నిర్వహించనున్నారన్నారు.ఈ సందర్భంగా రామ్‌చరణ్ మాట్లాడుతూ, "ఆర్చరీ అనేది క్రమశిక్షణ, దృష్టి, నిలకడతో కూడిన క్రీడగా తెలిపారు.ఇలాంటి గొప్ప ఆట కోసం ఏఏయితో కలిసి పనిచేయడం గర్వంగా ఉందన్నారు.ఈ లీగ్ భారతీయ ఆర్చర్లకు ఒక అంతర్జాతీయ వేదికను అందించడమే కాకుండా,వారిని గ్లోబల్ స్పాట్‌లైట్‌లోకి తీసుకురావడానికి సహాయపడుతుందన్నారు.భవిష్యత్ అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.ఏఏఐ సభ్యులు మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన ఆర్చర్లకు ఈ లీగ్ ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందన్నారు.రామ్‌చరణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం ద్వారా దేశంలో మరింత మంది యువత ఆర్చరీ వైపు ఆకర్షితులవుతారని మాకు నమ్మకం ఉందన్నారు. ఏఏఐ ప్రధాన కార్యదర్శి వీరేంద్ర సచదేవా మాట్లాడుతూ ఈ ఆర్చరీ లీగ్ ఇతర క్రీడా లీగ్‌ల నుంచి స్ఫూర్తి పొంది ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఇది కేవలం ఒక లీగ్ మాత్రమే కాదని, భారత ఒలింపిక్ కలను సాకారం చేసేందుకు ఒక అడుగు అని ఆయన అన్నారు.రామ్‌చరణ్ వంటి ప్రపంచ స్థాయి వ్యక్తిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం ద్వారా ఈ లీగ్‌కు అంతర్జాతీయంగా మంచి ఆదరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జలవిహార్‌లో ముగిసిన రెండు రోజుల ట్రాఫిక్ సమ్మిట్-2025 వేడుకలు

**మొదటి పేజీ తరువాయి** :92 లక్షల మేరకు వాహనాలు ఉన్నాయని,రోజుకు 1500వరకు కొత్త వాహనాలు రోడ్లమీదకు వస్తున్నాయని, నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణ ఎంత కీలకమైందో అర్థం చేసుకోవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి ఆధునిక సిగ్నల్ వ్యవస్థలు,వి.ఐ.పి. కాన్వాయ్ నిర్వహణ,డ్రోన్,హై రైజ్ కెమెరా మానిటరింగ్, గూగుల్‌తో కల్సి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునాతనమైన సాంకేతిక పద్ధతులపై నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సమాజం,ఏమ్మెల్యేలు, పరిశ్రమల మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజా భద్రత,ట్రాఫిక్ నిర్వహణకు వినూత్న పరిష్కారాలను రూపొందించడమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు. ఇకనుంచి హైదరాబాద్ నగర పోలీసు కమీషనరేట్ పరిధిలో తాన్లా పల్స్ యాప్‌ను అందుబాటులో ఉంటుందని, ట్రాఫిక్ సమ్మిట్-2025 కార్యక్రమంల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సిటీ పోలీసుల తరపున,హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.సి.ఎస్.సి. సెక్రెటరి జనరల్ సి. శేఖర్‌రెడ్డి, నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,ట్రాఫిక్ ఫోరం జాయింట్ సెక్రెటరి వి. రాజశేఖర్‌రెడ్డి, ప్రముఖ సినీ నటుడు సాయి ధరమ్ తేజ్, నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవిస్,టి.సి.ఎస్. అధిపతి శ్రీనాగ్, టౌన్ ప్లానర్ మహేష్ సింగ్ థాపర డా. జనార్ధన్‌రెడ్డి, ముట్టీ అద్వానితోపాటు పలువురు ట్రాఫిక్ ,లా అండ్ ఆర్డర్ పోలీస్ డి.సి.పి.లు,ఇతర ఉన్నతాధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి వేడుకలకు శ్రీశైలం గౌడ్‌ను ఆహ్వానించిన దేవస్థానం సభ్యులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని శుక్రవారం సూరారం శ్రీ కట్టమైసమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం సభ్యులు తన నివాసం వద్ద కలిశారు. ఈ సందర్భంగా దేవస్థానం సభ్యులు మాట్లాడుతూ విజయదశమి శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశాంక్, ఈవో కృష్ణమాచార్యులు, మాజీ కౌన్సిలర్ జయరాం, ఆరిఫ్, కే శంకర్, గంగారం, శ్రీనివాస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో....ఉచిత రక్త దాన, నేత్ర, దంత చికిత్స శిబిరం



**మొదటి పేజీ తరువాయి** :వీకే మహేష్ ముదిరాజ్, బీజేవై ఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భాను ప్రకాష్, సేవాపక్షం స్టేట్ కో -కన్వి నర్ గీతమూర్తి, నేరేడ్ మెట్, వినాయక్ నగర్, మల్కాజిగిరి కార్పొరేటర్లు కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, శ్యాంల రాజ్యలక్ష్మి, శ్రవణ్, బీజేపీ సీనియర్ నాయకులు ఆర్ కె శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, కో కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, ఉడత నవీన్, పి.కిరణ్ కుమార్, ఓం ప్రకాష్ తదితరులు హాజరై నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ...బీజేపీ పార్టీ అధి ష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకూ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పార్టీ శ్రేణులు అనేక సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తుండటం అభినందనీయ మన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన జై కిసాన్ జై జవాన్ నినాదంతో దివంగత లాల్ బహదూర్ శాస్త్రి, భారత జాతి పిత మహాత్మాగాంధీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని 15 రోజులపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలి పారు. ప్రజలు వందల సంఖ్యలో రక్తదానం చేస్తున్నారు. తలసేమియా, సికెల్ సెల్ జబ్బు లతో బాధపడే వారికి, ప్రమాదాల్లో గాయప డి రక్తస్రావం అయిన వారికి రక్తం అందించ దానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. తల్లి బాగా లేక పోతే పిల్లలు బాగుండరు,పిల్లలు బాగుండక పోతే దేశం బాగుండదన్నారు. తల్లి ఆరోగ్యం కోసం నరేంద్ర మోడీ ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దీనిని కూడా ప్రజల్లోకి తీసుకొని వెళ్తున్నాం.ప్రజలు పెద్ద ఎత్తున సహకరించాలని ఎంపీ కోరారు. వర్షాల వల్ల ఇల్లు మునిగిపోతున్నాయి. నిత్యావసర వస్తువులు తడిచిపోయాయి. ప్రభుత్వం తాత్కారం చేయకుండా, పైసల కోసం చూడకుండా, నష్టపోయిన ప్రతి కుటుం బాన్ని ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో పూర్తి స్థాయిలో అసెస్మెంట్ చేసి ఎక్కడ ముంపు గురవుతుంది, ఎక్కడ నాలాలు పొంగుతు న్నాయి, అంచనాలు వేసి స్ట్రాటజీ నాలా లాంటి ప్రోగ్రాంని తీసుకొని దీనికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. డాంబర్ రోడ్లు పూర్తిగా ధ్వంసమైనాయి. పది నిమిషాల ప్రయాణానికి గంట గంటన్నర సమయం పడుతుంది. కాబట్టి యుద్ధ ప్రాతిపదికన రోడ్లన్నీ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.కాలనీలో మునిగిన ఇల్లు, గోడలు తడిచి ఫంగస్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అంటు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ళల్లో బురద వచ్చి కరాబ్ అయిన ఇళ్లను ప్రభు త్వ యంత్రాంగం ద్వారా క్లీన్ చేయించి ప్రజ లకు అందించాలని ఎంపీ ఈటల రాజేందర్ కోరారు

## సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా జి. బాలకృష్ణ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా జి. బాలకృష్ణ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన మెహిదీపట్నం పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించేవారు. అయితే ఇక్కడి పోలీస్ స్టేషన్‌నుంచి బదిలీ అయిన ఇన్‌స్పెక్టర్ రాంబాబు, బదిలీపై మెహిదీపట్నం పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ జి. బాలకృష్ణ మాట్లాడుతూ వాహనాదారులందరు తప్పనిసరిగ్గా ట్రాఫిక్ నియమ నిబంధలను పాటించాలని,ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించినవారిమీద ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. సిగ్నల్ జంప్‌లు,ఫుట్‌పాత్‌ల ఆక్రమణలకు పాల్పడి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వాహనాదారులందరు తప్పని సరిగ్గా హెల్మెట్‌లను ధరించి,ట్రాఫిక్ పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.

# న్యూ మారుతి సుజుకి విక్టోరిస్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




అమీర్ పేట,మేజర్ న్యూస్:మారుతి సుజుకి తన కొత్త విక్టోరిస్ కారు ను పవన్ మోటార్స్ షోరూమ్‌లో ఆవిష్కరించింది.హైబ్రిడ్ మోడల్ 28.65 కి.మీ.పి.ఎల్ మైలేజీ,ఆధునిక భద్రతా ఫీచర్లు మరియు ఫైవ్ స్టార్ భారత్ ఎన్ సి ఏ పి రేటింగ్ అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మారుతి కారు అంటే ఒక ట్రెండ్ ఇండియా లోనే చాలా మంది ఎక్కువగా వాడే కార్ మారుతి ఇపుడు పవన్ మోటార్స్ కొత్త మారుతి విక్టోరిస్ కారును తీసుకోవచ్చారు.ఈ కార్ చాలా లగ్జరీస్ గా ఉంది ఇంతా తక్కువ బడ్జెట్ లో ఇంత మంచి కారును అన్ని సదుపాయాలతో మారుతి తీసుకరవడం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యమంగా మధ్య తరగతి వాళ్ళని కూడా దృష్టి లో పెట్టుకోని మారుతి వాళ్ళు ఈ కార్ ను తీసుకవచ్చింనదుకు వాళ్ళని అభినందింస్తున్నా అన్నారు.కొత్త విక్టోరిస్ 1.5 లీటర్ హైబ్రిడ్ కారు పెట్రోల్ మరియు సిఎన్జి ఆప్షన్లలో అందుబాటులో ఉంది. పెట్రోల్ మోడల్ 21.18 కి.మీ.పి.ఎల్ మైలేజీ ఇస్తుండగా, హైబ్రిడ్ ఈ-సివిటి మోడల్ 28.65 కి.మీ.పి.ఎల్ మైలేజీ ఇస్తుందన్నారు .భద్రతలో ఇది భారత్ ఎన్ సి ఏ పి ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,సీబీ ఎచ్ సౌత్ ఈస్ట్ జోన్ ఆర్.సురేష్ బాబు,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఆర్ ఎమ్ ప్రతిబన్,పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి పాల్గొన్నారు.

# అనుటెక్స్ షాపింగ్ మాల్ ఏడవ వార్షికోత్సవం, దసరా సెలబ్రేషన్స్

### కొత్తపేటలో సందడి చేసిన సినీ తార నిధి అగర్వాల్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కొత్తపేటలోని అనుటెక్స్ షాపింగ్ మాల్ ఏడవ వార్షికోత్సవం,దసరా సెలబ్రేషన్స్ లో భాగంగా ప్రత్యేకమైన ఆఫర్లను ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ కొత్తపేటలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ హీరోయిన్ నిధి అగర్వాల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అనుటెక్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనుటెక్స్ కలెక్షన్స్ లో అన్ని వెరైటీలు చాలా బాగున్నాయి అని కొనియాడారు.

# ఘనంగా ఉద్యమ నేత జి.యన్.రెడ్డి జన్మదిన వేడుకలు...

### శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మిత్రులు...

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఉద్యమకారుడు, టిజేఏసీ నేత నరసింహారెడ్డి (జి ఎన్ రెడ్డి )జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కమల ప్రసన్న నగర్ లో జరిగిన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హాజరై శాలువా కప్పి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి యన్ రెడ్డి స్నేహితులు, ఉద్యమకారులు పాల్గొని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నేత మాచర్ల భద్రయ్య, నాయకులు భీమ్ రావు, వేముల ఆంజనేయులు, తల్లేపల్లి శేఖర్ రావు, చంద్రమోహన్ సాగర్, సిహెచ్ హనుమంతరావు, జి రాము సాగర్, కల్లేపల్లి లక్ష్మణ్, కె.పి



శివసాగర్, బాబు, గౌని శ్రీనివాస్ సాగర్, విద్యాసాగర్, ఖాజా బాబా, సంపత్, నవీన్ రెడ్డి, రాజు సాగర్, ఉపేందర్ రెడ్డి, సుమన్ సాగర్ పాల్గొన్నారు.

# గొల్ల లక్ష్మయ్య యాదవ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి వాస్తవ్యులు రామాలయం వీధిలో నివాసం ఉంటున్న గొల్ల లక్ష్మయ్య యాదవ్ (85) గురువారం రాత్రి స్వర్గస్తులైనరు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం ఉదయం లక్ష్మయ్య నివాసానికి వెళ్లి వారి మృతి పట్ల చింతిస్తూ నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

# గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ప్రపంచ పర్యావరణ హిత భవనాల వారోత్సవం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, సుస్థిరత, ఆవిష్కరణ, పచ్చని భవిష్యత్తును రూపొందించడంలో వాస్తుశిల్పం పాత్రను జ్ఞప్తిచేసుకోవడంలో భాగంగా 'ప్రపంచ గ్రీన్ బిల్డింగ్ వారోత్సవం-2025'ను నిర్వహించారు. తొలిరోజు, బీఆర్క్ రెండో ఏడాది విద్యార్థులు హైటెక్ సిటీలోని సీఐఐ-ఐజీబీసీ ప్రాంగణాన్ని సందర్శించి, ఇంధన-సమర్థవంతమైన వ్యవస్థలు, పర్యావరణ అనుకూల ప్రణాళికతో సహా స్థిరమైన డిజైన్ యొక్క అనుభవజ్ఞులైన ప్రత్యక్ష ఉదాహరణలను తెలుసుకున్నారు. రెండో రోజు, గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) ఆలోచింపజేసే వెబినార్ నిర్వహించింది. స్థిరత్వం యొక్క ఆర్థిక కోణాలను, పర్యావరణ హిత ఆలోచనలను ఆచరణీయ ప్రాజెక్టులుగా మార్చడానికి స్మార్ట్ పెట్టుబడుల సామర్థ్యాన్ని ఇందులో ప్రముఖంగా ప్రస్తావించారు. ఇక మూడవ రోజు, గీతం ప్రాంగణంలోని వ్యర్థాలను అద్భుతమైన డిజైన్ నమూనాలుగా పునర్నిర్మించడంలో విద్యార్థుల సృజనాత్మకతకు ప్రధాన వేదికగా మారింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో వ్యర్థాలను వనరుగా ఎలా మార్చవచ్చో తెలియజేయడంతో పాటు స్థిరత్వానికి వినూత్న, ఆచరణాత్మక విధానాలను జోడించారు.స్థిరమైన రేపటి కోసం ప్రపంచ పిలుపునకు అనుగుణంగా, నిర్మిత వాతావరణాన్ని పునరాలోచించడం, పున:రూపకల్పన చేయడం, పునర్నిర్మించడం పట్ల లోతైన అవగాహనను పెంపొందించేలా ఈ వేడుక సాగింది. కాగా, ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహ ఎస్. రెడ్డి సమన్వయం చేశారు.

# నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ అమలుకై సంతకం చేసిన మలబార్ గ్రూప్,డబ్ల్యూహెచ్ఓ ఇండియా

అమీర్ పేట,మేజర్ న్యూస్:నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి మలబార్ గ్రూప్ డబ్ల్యూహెచ్ఓ ఇండియా ఎంఓయుపై సంతకం చేసిందని మలబార్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక బాధ్యతకు నిరంతర నిబద్ధతలో భాగంగా, మలబార్ గ్రూప్,డబ్ల్యూహెచ్ఓ ఇండియా సహకారంతో నర్చరింగ్ బిగినింగ్స్ అనే కొత్త సిఎస్ఆర్ చొరవను ప్రారంభించినట్లు ప్రకటించింది.ఈ ప్రాజెక్ట్ పిల్లల మానసిక మరియు మేధో వికాసానికి మద్దతు ఇస్తూనే, వెనుకబడిన పట్టణ వర్గాల తల్లులు మరియు పిల్లల పోషకాహారం మరియు మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి రూపొందించబడిందన్నారు.నర్చురింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ గ్రూప్ యొక్క ప్రధాన హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్‌పై నిర్మించబడింది. గర్భధారణ నుండి పిల్లల ప్రారంభ వృద్ధి సంవత్సరాల వరకు మొదటి 1,000 రోజులు శారీరక,మానసిక మరియు మేధో వికాసానికి కీలకమని గ్లోబల్ అధ్యయనాలు హైలైట్ చేస్తున్నాయి.దీనిని పరిష్కరించడానికి,ఈ ప్రాజెక్ట్ తల్లులు మరియు పిల్లలకు ఉచిత పోషకాహారాన్ని అందిస్తుంది,అలాగే శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే వైద్య సేవలను అందిస్తుంది. ప్రారంభంలో,దీనిని ఢిల్లీలోని పట్టణ సమాజాలలో ప్రారంభిస్తారు,ఇతర




రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు ఉంటాయన్నారు.ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ,నర్చురింగ్ బిగినింగ్స్ మాకు చాలా ముఖ్యమైన ప్రాజెక్ట్, ఎందుకంటే ఇది మా హంగర్ ఫ్రీ వరల్డ్ చొరవ ప్రభావాన్ని విస్తరిస్తుంది.పిల్లలు గర్భం దాల్చినప్పటి నుండి వారి ప్రారంభ సంవత్సరాల వరకు సరైన పోషకాహారాన్ని పొందినప్పుడు మాత్రమే.వారు మానసికంగా మరియు శారీరకంగా వారి పూర్తి సామర్థ్యానికి ఎదగగలరా? విచారకరంగా, మన సమాజంలో చాలా మంది దీనిని కోల్పోతున్నారన్నారు.

# హైదరాబాద్‌తో సహా ఐదు నగరాల్లో పాండా-మోనియం సంబరాలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : సోషల్ (సోషల్), హాంగ్‌కాంగ్ టూరిజం బోర్డ్ సంయుక్తంగా "పాండా- మోనియం అనే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని భారత్‌లో ప్రారంభించాయి. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 21 వరకు జరిగే ఈ నెల రోజుల వేడుకలో, దేశంలోని ముంబై, ఢిల్లీ-ఎన్సీఆర్, బెంగళూరు, హైదరాబాద్, పుణేలోని 45 సోషల్ అవుట్‌లెట్లు పాండా-ప్రేరణతో కూడిన ఆటస్థలాలుగా మారనున్నాయి. ఈ భాగస్వామ్యంతో హాంగ్‌కాంగ్ యొక్క అత్యంత ప్రతిష్టాత్మక ప్రతినిధి పాండా భారతీయులకు మరింత చేరువవుతుంది. ఆఫ్లైన్ అనుభవం, డిజిటల్ ఇంటరాక్షన్ కలిపి హాంగ్‌కాంగ్ పర్యటనపై ఆసక్తి రేకెత్తించడమే లక్ష్యం. ప్రధాన ఆకర్షణలు: హైదరాబాద్‌లో మైండ్‌స్పేస్ సోషల్, బెంగళూరులో బెల్లందూర్ సోషల్, ముంబైలో ఖార్ సోషల్, ఢిల్లీలో కానాట్ ప్లేస్ సోషల్ ఈ నాలుగు ప్రధాన అవుట్‌లెట్లు 50%-%100 లైఫ్‌సైజ్ పాండా ఇన్‌స్టాలేషన్‌లతో పాండా ప్రపంచాలుగా మారతాయి. అన్ని అవుట్‌లెట్లలో కూడా పాండా ఐ హాంగ్‌కాంగ్ ట్రివియా, ఇంటరాక్టివ్ క్యూఆర్ కోడ్స్, ప్రత్యేకమైన హాంగ్‌కాంగ్-ఇన్స్పైర్డ్ కాక్‌టైల్స్ %ఉ% మాక్‌టైల్స్ అందుబాటులో ఉంటాయి. ఇంప్రెసారియో ఎంటర్‌టైన్‌మెంట్ %ఉ% హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ దివ్య అగర్వాల్ మాట్లాడుతూ సోషల్‌లో మేము ఎల్లప్పుడూ సంస్కృతి, సమాజం కలిసే వేదికలను సృష్టిస్తాం. హాంగ్‌కాంగ్ టూరిజం బోర్డ్‌తో ఈ భాగస్వామ్యం పాండాల ద్వారా హాంగ్‌కాంగ్‌ను కొత్తగా, సరదాగా, గుర్తుండిపోయే విధంగా చూపిస్తుందన్నారు. హాంగ్‌కాంగ్‌లోని పాండాలు: యింగ్ యింగ్, లే లే (ఒరిజినల్ జంట %-% ఓషన్ పార్క్), అనన్, కే కే (చైనా సెంట్రల్ గవర్నమెంట్ నుండి 2024లో బహుమతిగా అందినవి), గత సంవత్సరం జన్మించిన యింగ్ యింగ్ యొక్క తొలి పాండా ట్విన్స్, ఈ పాండాలు స్నేహానికి, పర్యావరణ సంరక్షణకు, తూర్పు-పశ్చిమాల మధ్య హాంగ్‌కాంగ్ వంతెన స్థానానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. "పాండా-మోనియం" ద్వారా వాటి వారసత్వాన్ని మరోసారి జరుపుకుంటూ, భారతీయ ప్రయాణికులను హాంగ్‌కాంగ్ వైపు ఆకర్షించే ప్రయత్నం జరుగుతోంది.

# లైబ్రరీ వద్ద ఉద్రిక్తత..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అడ్డుకున్న పోలీసులు నిరుద్యోగులకు సంఘీభావంగా,గ్రూప్ 1 అభ్యర్థులకు మద్దతుగా,చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగులతో పాటు పుస్తకాలు చదువుకోవడానికి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రావడంతో పోలీసులుఅడ్డుకున్నారు.తాను చదువుకోడానికి మాత్రమే వచ్చానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసులకు చెప్పారు. లైబ్రరీ అందరిదీ అని దేశంలో ఏ పౌరుడైన చదువుకునే హక్కు ఉందని పోలీసులకు చెప్పడంతో చదువుకోవడానికి అనుమతి ఇచ్చారు. కాకా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వస్తున్నారని ముందస్తు సమాచారం మేరకు పోలీసులు భారీ ఎత్తున నగర గ్రంథాలయం వద్ద మోహరించారు. అరెస్టు చేయడానికి సైతం దాదాపు ఆరు వాహనాలను అందుబాటులో ఉంచారు.

సూర్య
www.suryaa.com
శనివారం
20 సెప్టెంబర్ 2025

# టిటిఎఫ్ హైదరాబాద్ ప్రీ-ఫెస్టివ్ ట్రావెల్ ట్రేడ్ ప్రారంభం





మాదాపూర్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసిసి)లో నేడు టిటిఎఫ్ హైదరాబాద్ 2025 ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరిగే ఈ బి2బి ట్రావెల్ ట్రేడ్ ఈవెంట్ పండుగ మరియు శీతాకాల సెలవుల సీజన్‌కు ముందుగా నెట్‌వర్కింగ్, వ్యాపార అవకాశాలకు వేదికగా నిలుస్తోంది. దేశీయ, అంతర్జాతీయంగా ప్రయాణాల ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్న హైదరాబాద్, పర్యాటక రంగానికి ముఖ్యమైన మార్కెట్‌గా నిలుస్తోంది. ఈ సంవత్సరం టిటిఎఫ్‌లో 10కు పైగా భారతీయ రాష్ట్రాలు, ఐదుకు పైగా దేశాల ప్రతినిధులు, 4000కు పైగా ట్రావెల్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు. ఎగ్జిబిటర్లు భారత మార్కెట్‌కు అనుగుణంగా ప్రత్యేక ప్యాకేజీలను ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతి మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. గౌరవ అతిథిగా తెలంగాణ టూరిజం డైరెక్టర్, టిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, ఐఎఎస్ పాల్గొన్నారు. పర్యాటక రంగానికి చెందిన నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు, మీడియా సభ్యులు కూడా ఈ వేడుకలో హాజరయ్యారు. రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపు బతుకమ్మ పండుగ వేడుకలను టిటిఎఫ్ హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక శాఖ ప్రారంభించింది. సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు జరిగే ఈ వేడుకలు వరంగల్‌లోని చారిత్రాత్మక 1000 స్తంభాల ఆలయం వద్ద ప్రారంభమవుతాయి. పూలతో అలంకరించిన బతుకమ్మలు, జానపద కళారూపాలు, మహిళల ఉత్సాహభరితమైన పాల్గొనడం పండుగ ప్రత్యేకతగా నిలుస్తాయి. తెలంగాణ, గోవా, కర్ణాటక, జమ్మూ %డ% కాశ్మీర్, గుజరాత్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, మేఘాలయ తదితర రాష్ట్రాలు తమ పర్యాటక బోర్డులతో పాల్గొంటున్నాయి. అదనంగా మహీంద్రా హాలిడేస్, ఐఆర్‌సిటిసి, డెస్టినేషన్ ఇండియా, సెరీన్ సీస్ గోవా, వైల్డ్ ప్లానెట్ రిసార్ట్ వంటి ప్రముఖ ప్రైవేట్ సంస్థలు తమ ఉత్తమ ఆఫర్లను ప్రదర్శిస్తున్నాయి. ఈ సందర్భంగా ఫెయిర్‌ఫెస్ట్ మీడియా చైర్మన్, సీఈఓ సంజీవ్ అగర్వాల్ మాట్లాడుతూ "దక్షిణ భారతదేశ ట్రావెల్ ట్రేడ్‌కు టిటిఎఫ్ హైదరాబాద్ కీలక వేదిక. 150కు పైగా ఎగ్జిబిటర్లు, 4000కు పైగా వాణిజ్య సందర్శకులతో ఈ ఎడిషన్ పండుగ సీజన్‌కు ముందు వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి బలమైన వేదికగా నిలుస్తోంది" అని అన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం అవుట్‌బౌండ్ ప్రయాణ వృద్ధికి ప్రధానంగా మారడం, హైదరాబాద్ సాంస్కృతిక, వ్యాపార ఆకర్షణల కలయికతో పర్యాటక రంగంలో దాని పాత్ర మరింత విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ ప్రదర్శనలో వ్యాపార సంబంధాలు, కొత్త గమ్యస్థానాలు, పర్యాటక ప్యాకేజీల పరిచయం ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

## ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం.. పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి అని పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను డీసీ గంగాధర్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్ , పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగాని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని కోరారు. రోడ్డు పక్కన గల విద్యుత్ స్తంభాలను స్థానభ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని అన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్ ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ , టౌన్ ప్లానింగ్ ఏసిపి జిషన్, టిపిఎస్ మధు నాయకులు కార్యకర్తలు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 10 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలంటూ అధ్యాపకుల నిరసన ధర్నా

### ధర్నాకు మద్దతు పలికిన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మైనార్టీ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు గత 10 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలంటూ గురువారం అధ్యాపకులందరు నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని మైనార్టీ గురుకులాల సొసైటీ ప్రధాన కార్యాలయంను బి.సి. విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గురుకులాల అధ్యాపకులతోకల్సి కార్యాలయాన్ని ముట్టడించి, నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పాల్గొని ప్రసంగిస్తూ గతంలో గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ లెక్చర్స్‌కు రూ.33వేల జీతం ఉండగా, వాటిని రూ.21వేలకు తగ్గించడం, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్‌లకు రూ.32వేలు ఉండగా, రూ.21వేలకు తగ్గించడం,ట్రెండ్ గ్రాడ్యుయేట్ టీచర్స్‌లకు రూ.26వేలు ఉండగా, వాటిని రూ.18వేలకు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు రాత్రి.పగలు ఎంతో కష్టపడి గురుకులాల్లో మెరుగైన ఫలితాలు తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్న వారి జీతాలపై ప్రభుత్వం కోత విధించడం సరియైన పద్ధతికాదని,ఇప్పటికే గురుకులాల అధ్యాపకులు గత 10 నెలలుగా జీతాలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టడం ఎంతవరకు న్యాయమని ఆయన చెప్పారు. వేసవి కాలంలో అధ్యాపకులచేత పని చేయించుకుంటూ జీతాలుకూడా సక్రమంగా చెల్లించకపోవడంతో అధ్యాపకులు నిరాశతో తమకు అప్పగించిన విధులను నిర్వహిస్తున్నారని,సమాన పనికి,సమాన వేత నం ఇవ్వవల్సిన రాష్ట్ర ప్రభుత్వం,ఏకంగా అధ్యాపకుల జీతాలమీదే కోతలు విధించడం ఇదెక్కడి న్యాయమని,ఇప్పటికే నిత్యావసర వస్తువులు,కూరగాయాలు,ఇంటి అద్దెలు ఆకాశాన్ని అంటుతుండడంతో, అధ్యాపకులు జీతాలను పెంచవల్సిందిపోయి, ఏకంగా వారి జీతాలనే కోతలు విధించడంవల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గురుకులాల అధ్యాపకుల వేతనాలను యధాతథంగా ఉంచి, పెండింగ్‌లోనున్న 10 నెలల జీతాలనుకూడ వెంటనే చెల్లించి, అధ్యాపకులను ఆదుకోవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంమీద ఉందని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం నేతలు వేముల రాధాకృష్ణ, గుజ్జకృష్ణ,పగడాల సుధాకర్,వంశీకృష్ణ,బాలకృష్ణ,రవి, ఆశీష్‌తోపాటు పెద్ద సంఖ్యలో గురుకులాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవ వేడుకలకు తప్పకుండా రావాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీ పి ఓ ఏ) సెంట్రల్ కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజ నర్సింహా, బిసి సంక్షేమ శాఖ , హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రిన్సిపల్ సెక్రటరీ , ఐఏఎస్ క్రిస్టినా జడ్ చోంగ్త్, లను తెలంగాణ సచివాలయం లో కలిసి ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలకు రావాలంటు ఆహ్వాన పత్రికను అందజేశారు . ఈనెల 25 న హైదరాబాద్ లో "ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ "వేడుకలకు ముఖ్య అతిథులుగా రావాలంటు వారిని కోరారు. ఫార్మసిస్టులు ఘనంగా నిర్వహించే ఈ వేడుకలకు తప్పకుండా హాజరు అవుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. వి శ్రీహరి, యస్. ఆనంద్ కుమార్,టి యం హెచ్ ఇ యు స్టేట్ ప్రెసిడెంట్ రాబర్ట్ బ్రూస్ తదితరులు పాల్గొన్నారు

## భవాని ఎన్‌క్లేవ్ కాలనీలో ఓపెన్ జిమ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని భవానీ ఎన్‌క్లేవ్ కాలనీలో జరుగుతున్న ఓపెన్ జిమ్ పనులను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. కాలనీలో ఓపెన్ జిమ్ వ్యాయామాలు చేయడం ద్వారా శరీరం, మనస్సు, మానసిక స్థితిని ఉత్తేజపరుస్తాయమన్నారు. త్వరలోనే ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, గాయత్రి, జాయింట్ సెక్రటరీ స్పందన తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కురుస్తున్న వర్షాలపై తీసుకోవల్సిన జాగ్రత్త చర్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ టెలి కాన్ఫరెన్స్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరంలో కులుస్తున్న వర్షాలు ,తీసుకోవల్సిన జాగ్రత్త చర్యలపై బల్దియా ,హైడ్రా,పోలీస్, ట్రాఫిక్,జలమండలి,జిల్లా రెవెన్యూ,విద్యుత్,వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన సంబంధిత అధికారులతో రాష్ట్ర జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రత్యేకంగా టెలి కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండడంవల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. వచ్చే మూడు రోజులవరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికారులు విధుల్లో ఉండాలని ఆయన ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులకు గురిఅయినట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించాలన్నారు. ప్రజలు ఫిర్యాదుచేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను టి.వి.లు,సామాజిక మాధ్యమాలద్వారా ప్రజలకు తగిన సమాచారం తెలియజేయాలన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జివద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్ళాలని,అక్కడ పోలీస్ సిబ్బందినికూడ ఏర్పాటు చేయాలన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు వెళ్ళడానికి మ్యాన్ హోల్‌వద్ద ప్రమాదాలు జరుగకుండా ,అక్కడ బల్దియా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

# శ్రీరాంసుధానగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

## వరద ముంపు ప్రాంతాల్లో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పర్యటన...





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రీరాంసుధానగర్ లో రూ 9 లక్షల జిహెచ్ఎంసి నిధులతో మంజూరైన భూగర్భ డ్రైనేజీ (యూజీ డీ) పనులను కార్పొరేట ర్ సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎంతో కాలంగా ఎదురు చూసి చూసి, జీహె చ్ఎంసీ అధికారులను తాను పదే పదే అడుగుతున్న ఈ పనులకు ఎట్టకేలకు ఇప్పుడు నిధులు మంజూరై నేడు ఈ పనులు మొదలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అప్పారావు, సెక్రెటరీ కిరణ్ యాదవ్, సుబ్బారావు, బీజేపీ మౌలాలి డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన...ఇటీవల గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలైన సుభాష్ నగర్, సాధుల్లానగర్, షఫీ నగర్ కాలనీ లలో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పర్యటించారు. ఇక్కడి సమస్యలను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సాధుల్లానగర్ లో వేసిన గతంలో వేసిన చిన్న చిన్న పురాతన పైపులైను వల్ల వరద నీరు ఇళ్ళ ముంగిటకు చేరి స్ధానికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. ఈ పైపులైన్ మాకు అవసరంలేదు,రాత్రి కురిసిన వర్షాలకు ఎక్కడెక్కడ నుంచో వరద నీరు ఆ పైపుల నుంచి మా ఇళ్లలోకి నీళ్లు వచ్చాయని అవి వెంటనే తీసేయాలని సాధుల్లా నగర్ వాసులు కార్పొరేటర్ కి, ఏఈ మధురిమకు మెమొరాండం సమర్పించారు. రాబోయే రెండు రోజుల్లో తీసేయకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ. ఖుద్దూస్, సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో...'చాయ్ పే చర్చ' - పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని బీజేపీ నాయకులు అన్నారు. బీజేపీ కేంద్ర, రాష్ట్ర పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు నరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్ ఆధ్వర్యం లో 'చాయ్ పే చర్చ' కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..చాయ్ వాలా నుంచి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ఎదిగారన్నారు. ఈ సందర్భంగా మోదీ జీవిత ఘట్టాలు, సాధించిన విజయాలను వారు వివరిం చారు. దేశ ప్రజల కోసం మోదీ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని తెలిపారు. దేశమే తన కుటుంబంగా భావించే వ్యక్తి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులను శాలు వాలతో సన్మానించి వారి సేవలను బీజేపీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు శ్రవణ్, క్యానం రాజ్యలక్ష్మి,బీజేపీ సీనియర్ నాయకులు రాంబాబు, ఆర్ కె శ్రీనివాస్, ప్రభుగుప్తా, బక్క నాగరాజు, వాసంశెట్టి శ్రీనివాస్, డి.సంతోష్ కుమార్, ఉడుత నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాలకి కాంస్య పతకం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ పరధిలోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలకి కాంస్య పతకం. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69వ ఎస్ జి ఎఫ్ వారు నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ స్కూల్స్ టైక్వాండ్ (50 కేజీల బరువు) అండర్ 14 ఇయర్స్ పోటీల్లో శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని మామిడి సాహితీ పాల్గొని కాంస్య పతకాన్ని సాధించింది. సాహితీ సాధించిన విజయానికి పాఠశాల వ్యవస్థాపకులు మరియు చైర్ పర్సన్ శిరీష శంకర్ అభినందనలు తెలియజేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ లక్ష్యం వైపు అడుగులు వేసేలా కృషి చేస్తున్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



ఉప్పల్, మేజర్‌న్యూస్+ మిక్కిలినేని మను చౌదరీ, ఐ.ఎ.ఎస్ ని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీకీ ఎదురుగా, ఎన్ఎఫ్‌సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టిఎస్ఐఐసికి సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని ఎన్ఎఫ్‌సి వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నది, ఇట్టి స్థలాన్ని అప్పట్లో టిఎస్ఐఐసి మౌలాలి ఐఎల్ఎ వారికి ప్రభుత్వం వారు అప్పగించాడము జరిగిందని ఆయన అన్నారు. ఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు, పార్కును అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు కోరడమైనది. అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎన్ఎఫ్‌సికి ఆనుకొని కడుతున్న ప్రవారీ గోడ ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ, నాగారం బాబు, దుర్గయ్య, నాగారం చంద్ర శేఖర్ రాపోల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కార్పొరేటర్‌లు, బీజేపీ నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. పండిత్ దీన్ దయల్ జయంతి అభియాన్ మల్కాజ్గిరి కన్వీనర్ దొమ్మాట సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి, వినాయక్ నగర్, సఫిల్ గూడ చౌరస్తాలలో బీజేపీ నాయకులు మొక్క లను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఆర్ కె శ్రీనివాస్ హజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని పెంచి,ప్రపంచ స్థాయిలో అగ్ర రాజ్యాలతో పోటీగా నిలిపి విమర్శకుల ప్రశంసలు పొం దిన నాయకుడు, భరతమాత ముద్దుబిడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి ప్రభు గుప్త, జిల్లా కో-కోశాధికారి బాలచందర్ గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు మంగేష్, సీనియర్ నాయకులు రాంబాబు, నర్సింగ్ రావు, జిల్లా నాయకులు ఓం ప్రకాష్, మహిళా మోర్చాజిల్లా నాయకులు అంజలి, జైశ్రీరామ్ కిరణ్, నందుయాదవ్, మురళీగౌడ్, శ్రీకాంత్ యాదవ్, గోపాల్, మహేష్, సాయిసురేష్, మల్లేష్ యాదవ్, సోమనాథ్ చారి, సాయి, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మూడుగుళ్ళ వద్ద 'స్వచ్ఛభారత్'

### చీపురు పట్టి రోడ్డు ఊడ్చిన కార్పొరేటర్‌లు, బీజేపీ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ ఓబీసీ మోర్చా మల్కా జిగిరి అసెంబ్లీ కన్వీనర్ పి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ మూడుగుళ్ళ వద్ద 'స్వచ్ఛభారత్' కార్యక్రమం నిర్వహిం చారు. ఇందులో భాగంగా మూడు గుళ్ల గుడి పరిసరాలను, అలానే నేరేడ్ మెట్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పరిసరాలను చీపురులతో శుభ్రం చేశారు. అలాగే స్కూల్ పిల్లలకు పుస్తకా లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ , నేరేడ్ మెట్ , మల్కాజిగిరి డివిజన్ ల కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, శ్రవణ్, బీజేపీ రాష్ట్ర నాయకులు వీ.కే మహేష్, గీతమూర్తి, ఆర్ కె శ్రీనివాస్, జిల్లా కో కోశాధికారి జీడి బాలచంద ర్ గౌడ్, రమేష్ గౌడ్, దొమ్మాటి సంతోష్ కు మార్, మంగేష్, స్వచ్ఛభారత్ నాగరాజు, విఠోబా, డాక్టర్ నరసింహ గౌడ్, ఉడత నవీ న్,ధనుంజయ, ఆదిత్య, సత్యనారాయణ, ధనరాజ్, అనిల్, మహాశెట్టి, ఓంప్రకాష్, సాయి సురేష్, కిరణ్ ముదిరాజ్, గోపాల్, ఆకారం సాయి, మల్లికార్జున్, జగదీష్, సుమలత , జ్యోతిర్మయి, రాచకొండ మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛ భారత్ లక్ష్యం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ బైరమల్ గూడా చౌరస్తా బీజేపీ చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమాల భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ %-% “స్వచ్ఛ భారత్ ఉద్యమం దేశాన్ని ఆరోగ్యవంతమైన దిశగా నడిపించే ప్రజా కార్యక్రమం. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి శుభ్రతను అలవాటు చేసుకోవాలి” అన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న కాంపౌండ్ వాల్ చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. అలాగే ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్ యాదవ్, స్టేట్ ఓబీసీ మోర్చా మహిళా విభాగం నాయకురాలు లక్ష్మి ప్రసాద్, ఎరుకల మల్లేష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు యోగిరాజ్, కిరణ్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అమూల్య రెడ్డి, డివిజన్ నాయకులు గూడూరు అవినాష్ రెడ్డి, తిరుపతి, రాంపురం శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, విజయ్, రాజేష్, రజిత, జనార్ధన్ రెడ్డి, వేణుగోపాల్, నరేందర్ రెడ్డి, కళ్యాణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకులు సుబ్బరాజు జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్,: శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు వెంకట సుబ్బారాజు పుట్టినరోజు వేడుకలు హెచ్ఎంటి హిల్స్ కమ్యూనిటీ హాల్లో పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై సుబ్బరాజుకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదర్ నగర్ డివిజన్లో బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు కలిసి మెలిసి ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటారని నాయకుడు సుబ్బరాజు అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్యామల రాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, ,



పెద్ద భాస్కర్,వాళ హరీష్ రావు, రోజా, గోపరాజు శ్రీనివాస్, రాంబాబు రాజు, శివరావు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 27, 28న హైటెక్స్‌లో ఐఎంసీ లేడీస్ వింగ్ మహిళా పారిశ్రామికవేత్తల ప్రదర్శన



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఐఎంసీ లేడీస్ వింగ్ గత 38 ఏళ్లుగా ముంబైలో విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక మహిళా పారిశ్రామికవేత్తల ప్రదర్శనను తొలిసారిగా హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు జూబ్లీహిల్స్ లో ఒక ప్రకటన ద్వారా ప్రకటించింది. ఈ ప్రదర్శన సెప్టెంబర్ 27, 28, 2025 తేదీల్లో హైటెక్ సిటీ నోవోటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. 1987లో ప్రారంభమైన ఈ ప్రదర్శన మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలకు ఆదర్శవేదికగా నిలుస్తూ, ఆవిష్కరణలు, పట్టుదల, సహకారం అనే విలువలను ప్రతిబింబిస్తోంది. ఈ ఎడిషన్‌కి అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి రావు, ఉపాధ్యక్షురాలు అనితా చౌహాన్, చైర్‌పర్సన్ కల్పనా షా, కో-చైర్‌పర్సన్ జువేకా పాండా నాయకత్వం వహిస్తున్నారు. అలాగే, గత అధ్యక్షులు కల్పనా సింఘానియా, మీనల్ బజాజ్, రాధికా నాథ్, నయనతారా జైన్ వంటి వారి మార్గదర్శకత్వం, చ. శైలజా కిరణ్, గూల్ పెస్టోంజీ, మిహికా దగ్గుబాటి, పింకీ రెడ్డి, శ్రేయా కర్నాటి, విజయేశ్వరి చెరుకూరి వంటి సలహాదారుల సహకారం ఉంది. ఫ్యాషన్, కూట్యూర్, జ్యువెలరీ, యాక్సెసరీస్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు, హోమ్ డెకర్ వంటి విభిన్న రంగాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించనున్నారు. ఇది కేవలం షాపింగ్ వేదిక మాత్రమే కాకుండా మహిళా శక్తి, పారిశ్రామిక వికాసానికి ప్రతీకగా నిలిచే కార్యక్రమం. 38 ఏళ్ల విజయవంతమైన వారసత్వాన్ని హైదరాబాద్‌లో కొత్త అధ్యాయంగా రాయబోతున్న ఈ ప్రదర్శనలో భాగమవ్వడానికి నగర వాసులు సిద్ధమవ్వాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ప్రధాన మోడీ జన్మదినం సందర్భంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ కీర్తి హర్ష కిరణ్ సేవా కార్యక్రమాలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం తెలంగాణ 2025లో భాగంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్ శుక్రవారం రోజున బౌద్ధనగర్ డివిజన్ ఈశ్వరిబాయి నగర్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హన్మంతు ముదిరాజ్, బందెల సత్యనారాయణ, శ్యామ్ ముదిరాజ్, నాగరాణి, లక్ష్మి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువతతోనే సమాజ అభివృద్ధి: భాస్కర్ రావు

## సిద్ధార్థ డిగ్రీ పిజి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజం మరింత అభివృద్ధి చెందాలంటే నేటి తరం యువతతోనే సాధ్యం అవుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, డాక్టర్ జీ. నాగయ్యలు పేర్కొన్నారు. సిద్దార్థ కళాశాల నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉరుకులు పరుగుల జీవితంలో నేటి సమాజం ఉందని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే నేటి యువత ఉత్తేజ వంతంగా కావాలని విద్యార్థులకు సూచించారు. గత రెండు దశబద్దాలుగా సిద్దార్థ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్తాయిలో ఉన్నారని వారికి తగ్గ స్థాయిలోకి చేరాలని నూతన విద్యార్థులకు సూచించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా పట్టభద్రులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతిక విన్యాసాలతో అందరిని అకర్సింప జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ ఈ. మధుసూదన్ రావు, కళాశాల ప్రిన్సిపల్ ఏ. పద్మప్రియ, ఎన్. చంద్రశేఖర్, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర డివిజన్‌లో లోతట్టు ప్రాంతాల్లో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్, డీసీ ఆంజనేయులు, జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డి.ఈ. తిరుపతి, ఎ.ఈ. లావణ్య తో కలిసి పర్యటించారు. అనంతరం అక్కడ ఉన్న బస్తీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మీకు ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆ సమస్యను అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డి.ఈ. వెంకటేష్, హైడ్రా సిబ్బంది, సికింద్రాబాద్ ఇంచార్జి మార్షల్ సుబ్బయ్య, సిఓ వరుణా, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపునకు గురైన నివాసాలలో ప్రభుత్వం ఆహార పదార్ధాలు వంట సామాగ్రి అందజేయాలి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదిన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 15 రోజులు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున బౌద్ధనగర్ డివిజన్‌లోని ఎల్. నారాయణ నగర్, పార్సిగుట్ట న్యూ అశోక్ నగర్ బస్తీలలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మరియు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ పాల్గొని మాట్లాడుతూ నాలా పరివాహక ప్రాంతాలలో వర్షపు నీరు చుట్టుపక్కల ఇళ్లలో ప్రవహించి బియ్యం, పప్పు దినుసులు, పుస్తకాలు తడిసి ముద్దయ్యాయి, ఈ ప్రాంతంలో శుక్రవారం రోజున ఉదయం స్వచ్ఛ భారత్ నిర్వహించి జీహెచ్ఎంసి సిబ్బందితో కలిసి శుభ్రపరచాలని మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, లడ్డు, లింగం, బబ్లు, దీపక్, మహమూద్, శారద, ఇందిర మరియు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన నాంపల్లి మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు -ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః నాంపల్లి మండలంలో మొట్ట మొదటిసారి మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం నాంపల్లి జోన్ డిప్యూటీ ఐ.ఓస్ డా. విశ్వనాథ్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ,నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోత్ వేంకటేశ్వర్లులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువాకప్పి ఘనంగా సత్కరించి,మెమోంటోలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎం.ఎన్.ఓ. డి. సీతారామ ,శాస్త్రి,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,మండల స్థాయి ఉపాధ్యాయులు విద్యా రంగంలో చేసిన అద్భుత సేవలను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఐ.ఓస్. డా. విశ్వనాథ్ గుప్తా ప్రత్యేకంగా ముఖ్య అతిథులకు, అవార్డులను అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎవ్రీవన్ ఈజ్ ఇన్"తో కొత్త వైబ్రంట్ ప్రచారాన్ని ప్రారంభించిన అమెరికన్ టూరిస్టర్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రపంచంలోని అత్యంత విశ్వసనీయ ట్రావెల్ గేర్ బ్రాండ్లలో ఒకటైన అమెరికన్ టూరిస్టర్, తన ఉత్సాహభరితమైన, అందరినీ కలుపుకునే కొత్త ప్రచారంతో ప్రయాణ సీజన్ కొరకు టోన్ సెట్ చేస్తోంది. ఎవ్రీవన్స్ ఇన్' ప్రచారం నేటి యువత స్ఫూర్తిని వేడుక చేసుకుంటుంది, వారు కొత్త అనుభవాలు అర్థవంతమైన సంబంధాలతో సుసంపన్నమైన జీవితాన్ని చూస్తారుబీ బహిరంగ, సమ్మిళిత ప్రపంచంలో ప్రతి ప్రయాణం మరింత ప్రతిఫలదాయకంగా ఉంటుంది. మా ప్రచారం అంతా కలుపుకోవడం, సహజత్వం, యువత శక్తి గురించి. ఈ పాట మా ప్రయాణ గేర్ సూచించే అదే స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. సోనీ మ్యూజిక్‌తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా సిద్ధాంత్ అనన్య వంటి ప్రతిభను ఉపయోగించుకోవడం ద్వారా, మేం జన్ జడ్ యువ మిలీనియల్స్ భాషలో మాట్లాడుతున్నాం. ఫేమస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు %�DS% చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ రాజ్ కాంబ్లే ఈ ప్రచారం గురించి మాట్లాడుతూ ఎవ్రీవన్స్ ఇన్'తో, మేం నేటి సమాజానికి తగ్గ, సామాజికతతో కూడిన, నిర్లక్ష్యంగా సరదాగా అనిపించే కొత్త శక్తి తరంగాన్ని ప్రారంభించాలని కోరుకున్నాం. ఈ ప్రచారం జ్ఞాపకాలను సృష్టించడం గురించి, ప్రయాణ ప్రణాళికలను మాత్రమే కాదు, ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తారు!. 'ఎవ్రీవన్స్ ఇన్'తో, అమెరికన్ టూరిస్టర్ ఒక ఉద్యమాన్ని ప్రారంభిస్తోంది. ఈ ఉద్యమంలో సంగీతం, స్నేహితులు, ప్రయాణం కలిసిపోతూ అందరికీ ప్రేరణ కలిగించే, స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టిస్తోంది.

## యూసఫ్ గూడ కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నవంబర్ 1&2,న ఎన్ఎస్ఎన్ కరాటే లీగ్ 2025

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నవంబర్ 1 %�DS% 2, తేదీన ఎన్ఎస్ఎన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో ఎన్ఎస్ఎన్ కరాటే లీగ్ 2025 %-% సీజన్ 1 జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక టోర్నమెంట్ యూసఫ్ గూడ లోని కొట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్ ఎన్ఎస్ఎన్ బ్రాండ్ అంబాసిడర్, సామాజికవేత్త, ఎంట్రప్రెన్యూర్ కె. సిద్ధు రెడ్డి, యాక్టర్ ఎన్ఎస్ఎన్ చీఫ్ అడ్వైసర్ ఇంద్రసేన, భారత దేశ జాతీయ కరాటే జట్టు కోచ్, జాయింట్ సెక్రటరీ కీర్తన్, ఎన్ఎస్ఎన్ కరాటే లీగ్ ఆర్గనైజర్స్ మాస్టర్ పి నాని, మాస్టర్ శ్రీపాల్ రెడ్డి, మాస్టర్ నరేష్ తో కలిసి ఆవిష్కరించారు. సిద్ధు రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ ఎన్ అంటే %-% లిజెక్స్ స్టార్స్ ఆఫ్ ది నేషన్‌లి ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కి తన ప్రోత్సాహం అందించడం తో పాటు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించడం గర్విస్తూ ఇది ఎంతో గొప్పగా సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను ఎంతోమంది ఆడపిల్లలు అబ్బాయిలు దీంట్లో పాల్గొని ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలి ఇలాంటి టోర్నమెంట్స్ ఎన్నో జరగాలి ఇంక ముందు స్థాయికి వెళ్ళాలి అని కోరుకుంటున్నాను. కరాటే అనేది ఎంత ముఖ్యమైనదో ప్రతి తల్లిదండ్రులు, ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి వాళ్ళని ప్రోత్సహించాలి అన్నారు. యాక్టర్ ఇంద్రసేన మాట్లాడుతూ తనకు సినిమాతో పాటు కరాటే, మార్షలర్ట్ లో 25 సంవత్సరాలపైగా అనుభవం ఉంది అని తెలుపుతూ క్రీడాకారులు తమ ప్రతిభ, క్రమశిక్షణ, మరియు క్రీడాస్ఫూర్తిని జాతీయ వేదికపై ప్రదర్శించడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది అని కరాటే పై ఆసక్తి ఉన్న ప్రతివారు ఈ అవకాశాన్ని వినియోగించి ఇందులో పాల్గొనాలి అని అన్నారు. కీర్తన్ మాట్లాడుతూ కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అఫిషియల్ గా ఎన్ఎస్ఎన్ కరాటే లీగ్ నీ అప్రూవ్ చేసింది, తెలంగాణ ప్రభుత్వం కూడా దీనిని సహకరించింది ఈ లీగ్ మన యాంగ్ జనరేషన్ కి చాలా మంచి ప్రోత్సాహం గా మారబోతోంది అలాగే ఈ పోటీల ద్వారా గెలుపొందిన వారికి దేశ, విదేశాల, ఆసియన్, కామన్ వెల్త్ వంటి ఇతర లీగ్స్ కి అవకాశాలు, ప్రభుత్వ సహకారాలు అందిపుచ్చుకునే అవకాశాన్ని అందిస్తుంది అని తెలిపారు. ఈ లీగ్ రిజిస్ట్రేషన్ కొరకు 7702777331 సంప్రదించాలని పేర్కొన్నారు.




# రిటైల్ జ్యువెలర్స్ గిల్డ్ అవార్డ్స్ 2025లో గ్లో బై కీర్తిలాల్స్‌కి అవార్డు



హైదరాబాద్, మేజర్‌న్యూస్:జెన్ జీ, మిలీనియల్స్ అనుదిన విలాసవంతమైన తీరుని పునర్నిర్వచిస్తున్న వజ్రాభరణాల బ్రాండ్ అయిన గ్లో బై కీర్తిలాల్స్ పరిశ్రమలో తన తొలి అవార్డుని గెలుచుకుంది. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ వేడుకలో వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన డాక్టర్ ఆర్.అరుణా నందన్ చేతుల మీదుగా కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ అందుకున్నారు.ఈ అవార్డు గెలుచుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన రిటైల్ జ్యువెలర్స్ గిల్డ్ అవార్డ్స్ 2025లో, "ఎక్సలెన్స్ ఇన్ డిజైన్ కలర్ స్టోన్ ఇయర్ రింగ్స్"గాను గుర్తింపు పొందన్నారు. హస్తకళా పనితనాన్ని మూలంగా చేసుకుంటూనే సమకాలీన శైలిలో సరికొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందని చెప్పారు. భారతీయ ఆభరణాల పరిశ్రమ రంగంలో సృజనాత్మకతని, ఆవిష్కరణని వేడుకచేసుకుంటూ "మనసుపెట్టి చేసిన రూపకల్పనలు, వివరంగా తీర్చి దిద్దడాలు ఎప్పుడూ కాంతులీనుతాయనడానికి ఈ అవార్డే నిదర్శనం అన్నారు. కొత్తతరం ఆభరణాల ప్రేమికులకోసమే గ్లో బై కీర్తిలాల్స్ రూపుదాల్చిందన్నారు. పరిమితులని అధిగమిస్తూ వుండడానికి, వజ్రాలని మరింత ఉత్సాహభరితంగా, ఆధునికంగా, అర్థవంతంగా చేయడానికి ఈ గుర్తింపు మమ్మల్ని వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని చెప్పారు. గ్లోకు సంబంధించి, ఈ తొలి గెలుపు, అవార్డుకన్నా మించినదని, వజ్రాల మంచి రూపకల్పనలు, చక్కటి రంగులు, యవ్వనోత్సాహం కలగలిపి రూపుదిద్దే ట్రెండ్సెట్టర్ గా ఈ బ్రాండ్ ప్రభావశీలి అవుతోందనడానికి ఇదొక సంకేతం అన్నారు.గ్లో బై కీర్తిలాల్స్ షోరూంలు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, త్రిస్సూర్, ఈరోడ్, తిరుపూర్‌లో ఉన్నాయని, ఆన్ లైన్‌లో డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ గ్లో జువెల్స్ డాట్ కామ్ లో పూర్తి సేకరణలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

# సరూర్‌నగర్ చెరువు సుందరీకరణ దిశగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్ ధర్పల్లి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సరూర్‌నగర్ చెరువు కట్ట వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్షా సమావేశంలో జీహెచ్ఎంసీ, ఎస్ఎన్‌డీపీ, ఇరిగేషన్, మెయింటెనెన్స్ మరియు టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.ప్రస్తుతం చెరువు బండ్ బలోపేతం,వర్షపు నీటి మళ్లింపు %ఎ% కొత్త డ్రైనేజ్ లైన్లు, చెరువు అందాల పరిరక్షణ %ఎ% పచ్చదనం, చెరువు కట్ట వద్ద కొత్త వంతెన నిర్మాణం,ఎల్బీనగర్ నుండి సరూర్‌నగర్ వరకు సేవరేజ్ డ్రైనేజ్ నిర్మాణం,చెరువుల సంరక్షణ %ఎ% అభివృద్ధి సంబంధిత ఇతర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ధర్పల్లి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులు వేగంగా కొనసాగుతున్నాయని, వీటితో నీటి పారుదల నియంత్రణ, వరద నివారణ, చెరువుల అందాలు పెంపొందించడం సాధ్యమవుతుందని తెలిపారు. చెరువులను సమాజానికి సుస్థిర ఆస్తులుగా మార్చే దిశగా ఈ చర్యలు కొనసాగుతున్నాయని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ అశోక్ రెడ్డి, ఎస్ ఎన్ డి పి ఎస్ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ మాధవి లత, ఈ ఈ కార్తిక్, ఈ ఈ లేక్స్ నారాయణ, ఈ ఈ సరూర్‌నగర్ రమేష్ బాబు, డిసిలు ఎల్బీనగర్ మల్లికార్జునరావు, సరూర్‌నగర్ శ్రీనివాస్, పి పి ఎస్ ఎ జి పి ప్రతాప్,సత్యభామ, డి ఈ రవిచంద్ ,సరూర్‌నగర్ విజయ్‌కుమార్ , ఏ ఈ లు విజయ్‌కుమార్ ,సరూర్‌నగర్ మల్లికార్జున, లేక్స్ సతీష్, ఏ ఈ ఎస్ ఎన్ డి పి సతీషలు పాల్గొన్నారు.



# కాలనీలలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బండచెరువు దిగువ ప్రాంతంలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సిఫెల్ కాలనీ, దుర్గానగర్, దొడ్డబస్తీలలో శుక్రవారం కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, ఈఈ లక్ష్మణ్ డిఈ లౌక్య, ఏ ఈ సత్యలక్ష్మితో కలిసి పర్యటించారు. ఇటీవల వరుసగా కురిసిన వర్షాలకు జలమయమైన ప్రాంతాలలో పర్యటించి సమస్యలను పరిశీ లించారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్లు, డ్రైనేజీ, సమస్య పరిష్కరించాలని కోరారు. వర్షం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర వుతున్నాయని తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రెసిడెంట్ నోరి సత్యమూర్తి, సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ,రత్నభూషణ్ రావు, కిషోర్, రామకృష్ణ, చారి, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో శుక్ర వా రం డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అధికారుల తో కలిసి పర్యటించారు. గత కొద్ది రోజులు గా భారీ వర్షాల వల్ల చేరుకున్న చెత్త వల్ల మళ్ళీ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా చెత్తను తీయించారు. కొంత మంది ఇక్కడి ఓపెన్ నాలాలలో పరుపులు, దిండ్లు, చాపలు పార వేయడం ద్వారా ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు తెలిపారు.బండ చెరువు నీటిని ముందస్తు సమాచారం లేకుం డా దిగువ ప్రాంతాలకు వదలడంపై కార్పొరేట ర్ శ్రవణ్ అధికారులను నిలదీశారు. ఈ కార్య క్రమంలో డిఈ మహేష్, ఏఈ మహేష్, హైడ్రా సూపర్ వైజర్ శ్రీనివాస్, రమేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో అభివృద్ధి పనులను చేపట్టాలి

**కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నాణ్యతతో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో రూ10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె, జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఏఈ దివ్య జ్యోతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను గుర్తించి గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. ఆయా అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాల కనుగుణంగా చేపట్టి, నిర్ణీత సమయానికి ప్రజలకు అందుబా టులో తీసుకుని రావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, డివి జన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గాంధీ జయంతి వేడుకల ఏర్పాట్లను సంబంధిత అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లో గాంధీ జయంతి వేడుకల ఏర్పాట్లను సంబంధిత అధికారులు సమన్వయంతోకల్సి పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అక్టోబర్,2 లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లో నిర్వహించే గాంధీ జయంతి వేడుకలను నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాంతోకల్సి ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల అక్టోబరు,2వ తేదిన గాంధీ జయంతి వేడుకల్లో రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ఇతర ఉన్నతాధికారులు బాపూఘాట్‌ను సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం మ్యూజియంను సందర్శించి,అక్కడి వస్తువులను తిలకిస్తారన్నారు. శాఖల వారిగా చేపట్టే ఏర్పాట్లను అధికారులు సమన్వయంతోకల్సి నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ వేడుకల్లో నిరంతర విద్యుత్,పారిశుద్ధ్య పనులు,త్రాగునీటి ఏర్పాటు,బారీ కేటింగ్,ఉధ్యాన శాఖల ఆధ్వర్యంలో గాంధీ సమాధిని విభిన్న రకాల పూలతో సుందరీకరణ పనులు చేపట్టాలని, మెడికల్ స్టాళ్లతోపాటు అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. సౌండ్ ప్రూఫ్ జనరేటర్లు ఏర్పాటుచేసి, మీడియా పాయింట్,సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయాలని, పోలీసు బందోబస్తు, వాటర్ ప్రూఫ్ షామియానాలను ఏర్పాటు చేసి,ప్రోటోకాల్ అంశాలపై



సంబంధిత అధికారులతో ప్రత్యేకంగాకల్సి సమీక్షించారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కార్యాలయం డివిజనల్ అడ్మినిస్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవి,ఆర్.అండ్ బి. ఏగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మనోహర ,గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్, మండల తహసిల్దార్ దండు అహల్య,విద్యుత్,ఉద్యాన,బల్దియా, ఆర్.అండ్.బి.,ఫైర్,పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న రోగులకు అనుగుణంగా వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని విస్తరించాలి

- ఫార్మసీ, రక్త పరీక్ష కేంద్రాలకు ఆసుపత్రి పరిసరాల్లో నూతన నిర్మాణం చేపట్టాలి
- ఏరియా ఆసుపత్రి సందర్శనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపెరుగుతున్న రోగులకు అనుగుణంగా వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని విస్తరించాల్సిన అవసరం ఉందని, ఆసుపత్రిలోని ఫార్మసీ, రక్త పరీక్ష కేంద్రాల కోసం ఆసుపత్రి పరిసరాల్లో నూతన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. అట్టి పనులు పూర్తయితే ఫార్మసీ, రక్త పరీక్ష కేంద్రాన్ని అందులోకి తరలిచండం జరుగుతుందన్నారు. దాంతో కొంత మేర ప్రజల తాకి డి త తగ్గుతుందన్నారు. గతకరోనా సమయంలో ఇట్టి ఆసుపత్రి నందుఅప్పట్లో రెండు షెడ్స్ కూడా నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏరియా ఆసుపత్రిని సందర్శించి వైద్య సౌకర్యాలను, రోగుల తాకిడిని పరిశీలించారు. ఈ కార్యక్రమలో వనస్థలిపురం మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ బిఆర్‌ఎస్



అధ్యక్షులు చింతల రవికుమార్, నియోజకవర్గం బారాస యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్, ముద్దగౌని సుమన్‌గౌడ్, శ్రీనాద్, ఆసుపత్రి సూపరిటెండెంట్‌లు కృష్ణ, నాగేందర్, ఆర్‌ఎంఓ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన బిఆర్‌ఎస్ శ్రేణులు



గాజులరామారం మేజర్ న్యూస్ : 129 సూరారం డివిజన్ షాపూర్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన భారతం ప్రభావతి భర్త బి. వెంకట్ రావు, 125 – గాజుల రామారం డివిజన్ లో నివాసం ఉండే దూదేకుల ఖలీల్ తండ్రి జలీల్ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధిని మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని శుక్రవారం లబ్ధిదారులు భారతం ప్రభావతికి 1.10 లక్షలు, దూదేకుల ఖలీల్ కు 2.10 లక్షలను చింతల్ లోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, సుంకరి చందు, చిన్నా చౌదరి, శివా నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూయార్క్‌లో రోజారమణికి “స్వరమయూరి” బిరుదు ప్రదానం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 :ప్రముఖ నటి రోజారమణి 66వ జన్మదిన వేడుకలను ఎస్ బి పి మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో న్యూయార్క్ లోని ప్రముఖ సంస్థలు తెలుగు సాహిత్య సాంస్కృతిక సంఘం, ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తెలంగాణ అమెరికన్ తెలుగు సంఘం, న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం సహకారంతో న్యూయార్క్ లాంగ్ ఐలాండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోజారమణికి జీవిత సాఫల్య పురస్కారంతో పాటు “స్వరమయూరి” బిరుదు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరేళ్ల వయసులోనే భక్తప్రహ్లాద చిత్రంతో జాతీయ పురస్కారం అందుకొని, ఆరు దశాబ్దాలుగా నటన, డబ్బింగ్‌లో విశేష కృషి చేశారని తెలిపారు. అనంతరం టిఎల్ సిఏ భవనం నిర్మాణానికి విరాళం అందించిన గజల్ కవి రాజేష్ రెడ్డి, డా. మోహన్ బాదేలను సన్మానించారు. రోజారమణి మాట్లాడుతూ..తన 66వ జన్మదినం, సినీ ప్రస్థానంలో 60వ వసంతం ఇలాంటి ఘన సభలో జరుపుకోవడం తనకు జీవితాంతం మరచిపోలేని అనుభవమన్నారు. సభకు ముందు సంగీతకారులు గంగ, కిశోర్ కుంచెం, నాగేంద్ర బుర్రా ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు ఆమె ఒక ప్రకటనలో వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు ఉంటాయని అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారని, తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారని తెలిపారు. .తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల కోరారు.

# సహాయం ముఖ్యం రాజకీయం కాదు

### -కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:బల్కంపేట అండర్‌పాస్ వద్ద ఇటీవల వరదల్లో చిక్కుకుని ఒక యువకుడు మరణించిన ఘటనపై పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ స్పందించారు.ఈ విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు చేయడం సరికాదని ఆమె బిఆర్‌ఎస్ నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.హైడ్రా వ్యవస్థతో వరద నివారణ హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా నీరు నిలిచిపోకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసిందని కోట నీలిమ తెలిపారు.ఈ వ్యవస్థ ద్వారా వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని,బల్కంపేట అండర్‌పాస్ వద్ద కూడా హైడ్రా మోటార్లతోనే నీటిని తొలగిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అధికారులు రాత్రింబవళ్ళు కష్టపడుతున్నారన్నారు.వరద బాధితులకు సహాయం చేయడానికి వెళ్తే బిఆర్‌ఎస్ కార్యకర్తలు అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు.వారి రాజకీయాల వల్ల సహాయ కార్యక్రమాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలు పక్కన పెట్టి, ప్రజలకు సహాయం చేయడానికి ప్రభుత్వ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.వరదల్లో మరణించిన యువకుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పని చేసి ప్రజలకు సహాయపడాలని సూచించారు.అనంతరం కోట నీలిమ బేగంపేట్ డివిజన్‌లోని బ్రహ్మీణ్వాడి,రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని వెంగళ్ రావు నగర్‌లలో వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించారు.మోకాళ్ళ లోతు నీటిలో నడుచుకుంటూ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారికి ఆహారం,తాగునీరు పంపిణీ చేసి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# పిల్లల బువ్వకు పైసలు ఇవ్వరా ..

- దాదాపు రూ.100 కోట్లు విడుదల చేయాలి
- 18 నెలల డైట్ చార్జీలు, 22 నెలల అద్దెలు చెల్లించాలి
- జీతాలు రాక వార్డెన్ల కుటుంబాల ఆందోళన
- టోకెన్లు ఇచ్చి డబ్బులు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు
- అప్పులు తెచ్చిన 2 లక్షల 30 వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారు
- రాష్ట్రాన్ని కాంట్రాక్టర్లు, లీడర్లు కలిసి దోచుకుంటున్నారు
- నాలుగైదు రోజుల్లో ఇవ్వకుంటే ప్రభుత్వంపై తిరగబడతాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన 18 నెలలుగా పిల్లల డైట్ చార్జీలు, 22 నెలలుగా భవనాల అద్దెలు, వార్డెన్ల జీతాలు ఇవ్వలేనంత అద్వాన స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో కలిసి ప్రభుత్వ మొండి వైఖరి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వము దిగజారిపోయిందని అన్నారు. హాస్టల్స్ కు బిల్లులు ఇవ్వకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆపలేదని తెలిపారు. రూ .100 కోట్లు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు తీరుతాయని అన్నారు. నాలుగైదు రోజుల్లో బిల్లులు చెల్లించకుంటే విద్యార్థులతో కలిసి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రజా పాలన భవనం ముందు వంటావార్పు తో నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు తీర్చాలంటూ ప్రభుత్వానికి దాదాపు పదిసార్లు ఫిర్యాదు చేసిన, నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బిల్లులకు టోకెన్లు ఇచ్చి డబ్బులు విడుదల చేయకపోవడం దుర్మార్గమని విమర్శించారు. కేంద్రం ఇస్తున్న బడ్జెట్ ను సైతం రాష్ట్ర ప్రభుత్వం కాజేసి, విద్యావ్యవస్థను, పేద పిల్లల జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు. ఒకపక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి ఎగనంపెట్టే దుశ్చర్యలు చేస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. ఈ 22 నెలల పాలనలో రెండు లక్షల 30 వేల కోట్లు తెచ్చిన అప్పులు, ఎక్కడ ఖర్చు పెట్టాలో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు, లీడర్లు కలిసి రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని వెల్లడించారు. పాలన ఇలానే సాగితే నేపాల్, శ్రీలంక ,బంగ్లాదేశ్ మాదిరిగా ప్రజలు తిరగబడి పాలకులను రాళ్లతో తరిమి కొడతారని హెచ్చరించారు. సొంత బిల్డింగులు కట్టరు, అద్దెలు చెల్లించక విద్యార్థుల సదువులు ఎలా సాగుతాయని ప్రశ్నించారు. భవనాల యజమానులు హాస్టల్స్ ను మూయొద్దని, ప్రభుత్వంతో కొట్లాడి బకాయిలు ఇప్పిస్తామని ఆయన విజ్ఞప్తి చేశారు. దసరా లోపు సంక్షేమ హాస్టల్ల సమస్యలు తీర్చకుంటే తమ ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు జి అనంతయ్య, నందగోపాల్, శివకుమార్ యాదవ్, నరేష్ గౌడ్, రవి యాదవ్, కిరణ్, పి .భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఫ్లెక్సీని చింపిన ద్రోహులను తక్షణమే శిక్షించాలి

### మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ కమాన్ దగ్గర దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మ దినోత్సవం అలాగే తెలంగాణ సాయుధ పోరాటానికి చిహ్నమైన తెలంగాణ విమోచన దినోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీని చింపి వేసి సమాజంలో విద్వేషాలు రగిలించిన దేశ ద్రోహులను తక్షణమే పట్టుకొని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బాచుపల్లి ఎస్ హెచ్ ఓ సతీష్ కుమార్ ని కోరడం జరిగింది. ఈ దుర్ఘటనకు కలత చెందిన మోడీ అభిమానులు, బీజేపీ నాయకులు, తెలంగాణ విమోచన సాయుధ పోరాట అభిమానులు శుక్రవారం కలిసి ఈ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, రాష్ట్ర నాయకులు దాసు నాగరాజు, బీజేపీ జిల్లా నాయకులు డా. ఎం ఆర్ ఎస్ రాజు, రచ్చ చక్రధర్, కార్పొరేషన్ నాయకులు అశోక్, బాబు చౌదరి, కొండమ్ నాయుడు, సత్య, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్3 గ్లమోర - సీజన్ 3 గ్రాండ్ ఎగ్జిబిషన్" ఘన ప్రారంభం



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఎస్వీల్ ఏరిన, రాక్ టౌన్ కాలనీ వద్ద నిర్వహించిన "ఎస్3 గ్లమోర – సీజన్ 3 గ్రాండ్ ఎగ్జిబిషన్" ను మాజీ మంత్రి, మహేశ్వరం సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, పాతూరి సుధాకర్ రెడ్డి, నిర్వాహకులకు సబితా రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు.కార్యక్రమంలో ఆర్కే పురం , సరూర్ నగర్, ఎల్బీనగర్ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక రుగ్మతలపై బతుకమ్మ పాటలతో ప్రజలను చైతన్యం చేయాలి

### మంత్రి జూపల్లి కృష్ణారావు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : సామాజిక రుగ్మతలపై బతుకమ్మ పాటలు పాడుకుంటూ ప్రజలను చైతన్యం చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ విశిష్టత ఆచరణ అంశంపై జరిగిన సదస్సును రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పండుగను జరుపుకుందామని పిలుపునిచ్చారు. సంస్కృతిలో భాగంగా ఏళ్లకు ముందు జరుపుకున్న మాదిరిగా బతుకమ్మ పండగ నిర్వహించుకోవాలన్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా నిర్వహిస్తున్నామని ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. డీజే సౌండ్లతో కాకుండా చప్పట్ల శబ్దంతో బతుకమ్మ జరుపుకోవాలన్నారు.మరోవైపు సమాజంలో అనేక విషయాలలో జీవనవిధ్వంసం జరుగుతుందని ఆ విధ్వంసాన్ని ఆపేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. బతుకమ్మ సందర్భంగా జీవన విధ్వంసంపై పాటలు అల్లి పాడుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సలహా మండలి కన్వీనర్, ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, జూపాక సుభద్ర, భవానిరెడ్డి, ఇందిరా శోభ సాంస్కృతిక శాఖ సలహామండలి సభ్యులు బి. నర్సింగరావు, కవి యాకూబ్, బాద్మీ శివకుమార్, ముచ్చర్ల దినకర్, నేర్నాల కిషోర్, దరువు ఎల్లన్న , దరువు అంజన్న, ఒగ్గు రవి, చక్రాల రఘు, ఖాజా పాషా, పల్లె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్.కింద మంజూరైన చెక్కులను సొంత ఖాతాల్లో జమచేసుకున్న నిందితులను అరెస్టు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః ముఖ్యమంత్రి సహాయ నిధికింద మంజూరైన చెక్కులను తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమచేసుకుని అసలైన లబ్దిదారులకు నిండా మోసగిoచిన ఏడుగురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు గురువారం అరెస్టుచేసి, రిమాండ్కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి ఇన్స్పెక్టర్ కె. వేంకటేశ్వర్రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.....కరీంనగర్ జిల్లా పెదపల్లి మండలంని గోవరి జరాని గ్రామానికి చెందిన పొట్ల రవి(46),జనగామ నాగరాజు (40),ఘటేటి భాస్కర్ (33),ధర్మారం రాజు (50),కాంపల్లి సంతోష్ (35),చిట్యాల లక్ష్మి (65),అసంపెల్లి లక్ష్మి లుకల్సి కట్టుకథలతో నకిలీ లబ్దిదారులుగా గుర్తింపబడి, క్రిమినల్ కుట్రద్వారా సి.ఎం.ఆర్.ఎఫ్. నిధులను తమ వ్యక్తిగత ఖాతాల్లో రూ. 8,71,00లను జమ చేసుకుని,బ్యాంకునుంచి డబ్బులు విత్డ్రా చేసుకుని, ప్రభుత్వానికి అసలైన అర్హులైన నిరుపేద బాధితులను నిండా మోసం చేసినట్లు తమ విచారణలో తేలిందన్నారు. బాధితులు తమ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసును డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణ,తమ పోలీస్ సిబ్బందితోకల్సి లోతుగా ధర్యాప్తుచేసి,ఏడుగురు నిందితులను అరెస్టుచేసి,గురువారం రిమాండ్కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో పరారీలోఉన్న మరికొందరు నిందితులను అరెస్టు చేసేందుకు తమ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసును వెస్ట్ జోన్ డి.సి.పి. ఎం. విజయ్కుమార్ పర్యవేక్షణలో, జూబ్లీహిల్స్ డివిజన్ ఏ.సి.పి. ఎస్. వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతుంది.

## ఉత్పత్తిదారులకు మార్కెటింగ్ విధానంపై అవగాహన కల్పించాలి–జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లా పరిధిలోని సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తిదారులు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ పెంచుకునే దిశగా ప్రభుత్వ సైట్ జిఈఎంద్వారా అప్ లోడింగ్ చేసుకునే విధంగా తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టరు హరిచందన దాసరి అన్నారు. జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఈ కామర్స్ జిఎస్టీ,రిజిస్ట్రేషన్ విధానం ,ఉత్పత్తుల మార్కెటింగ్ విధానంపై అవగాహన కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంకాగా, వారి ఆర్థిక బలోపేతానికి ఉత్పత్తుల విక్రయ విధానంలో సహకారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జెమ్ పోర్టల్,ఫ్లిక్కార్ట్, ఒన్డిసి,మీషోవంటి ఈ–కామర్స్,పోర్టర్లద్వారా, ట్రయల్ జేస్లో ఉత్పత్తిదారుల ఉత్పత్తులను జేమ్ ఫోల్డర్లో ఐదు రిజిస్ట్రేషన్,జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉత్పత్తిదారులు,130 మంది వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోగా, అందులో 50కిపైగా మహిళా ఉత్పత్తిదారులే ఉన్నారని, వారికి తగిన అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జి.ఎం. పవన్కువార్,,ఏ.డి. హేమలత, ఎం.ఎస్.ఎం.ఈ. ఏ.డి. సుమతి, ఫ్యాకల్టీ నెంబర్ ముత్యాల శరత్,రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్ మాధవరెడ్డి, ఏ.డి. జెమ్ జంజీవ్ అధికారి, ఫ్లిప్కార్ట్ సభ్యులు అవేజ్ బుకారి,చిన్న,సూక్ష్మ ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ పెన్షన్ లు ఇస్తామన్న హామీ నెరవేర్చాలి

## ఎంఆర్ పిఎస్, వీహెచ్ పిఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికి పెన్షన్లు పెంచి ఇస్తామన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీ ఎస్, వీహెచ్ పీఎస్ నాయకులు కోరారు. శుక్రవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం వద్ద వీహెచ్ పి ఎస్,ఎంఆర్పి ఎస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయ కులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,జాతీయ నాయ కులు ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచంద్ర మాదిగ,వీహెచ్ పీఎస్ జిల్లా అధ్య క్షుడు ఎన్.వినయ్ మాదిగ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటు వంటి పెన్షన్ దారు లకు, వికలాంగులకు పెన్షన్లు పెంచి అందజే యాలని కోరారు. పెన్షన్లు ఇవ్వాలని కోరుతూ జిహెచ్ఎంసి పరిధిలో డివిజన్ లలో కార్పొరే టర్ లకు, మున్సిపాలిటీలలో వార్డు కౌన్సిలర్ల కు, జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామానున్న గ్రామ కార్యదర్శిలను కలిసి వినతిపత్రాలు అంద జేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగుతున్న ఈ ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 20 (శనివారం) మెమోరాండాలను అందించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎంఆర్ పీఎస్,విహెచ్ పి ఎస్ నాయకులకు పెన్షన్ దారులకు విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో పెన్షన్ దారులకు వికలాంగుల పెన్షన్ పెంచి అందించడంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి మార్గం చూపకుంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాన్ని దశలవారీగా మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, మాస పాక రమేష్, కే బి జె హరి, వై రాము,ఎం నాగేష్, పూర్ణచందర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సస్టైనబుల్ గ్లాస్ ఫైబర్ రీఇన్ఫోర్స్డ్ పాలిమర్ పరిశోధనలో కొత్త దారులు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: %-% టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ఒక మైలురాయి నిర్ణయంగా, ప్రపంచంలోనే అతి పెద్ద టెలికాం టవర్ సంస్థలలో ఒకటైన ఇండస్ టవర్స్ లిమిటెడ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాస్ (ఐఐటీ మద్రాస్) కలిసి గ్లాస్ ఫైబర్ రీఇన్ఫోర్స్డ్ పాలిమర్ స్ట్రక్చరల్ సెక్షన్స్ పై పరిశోధన ప్రారంభించాయి. ఇది రంగంలో తొలిసారిగా ఇండస్ట్రీ-అకాడమిక్ భాగస్వామ్యం, దీనిద్వారా స్ట్రక్చరల్, ఎకనామిక్, ఎన్విరాన్‌మెంటల్ ప్రయోజనాలను అధ్యయనం చేయనున్నారు. ఈ భాగస్వామ్యం ఇండస్ టవర్స్ యొక్క "ప్రగతి సీఎస్సీఆర్ కార్యక్రమంలో భాగం. ఇండస్ టవర్స్ సీటీఓ అనిల్ గుప్తా మాట్లాడుతూ ఐఐటీ మద్రాస్‌తో భాగస్వామ్యం ద్వారా జీఎఫ్ఆర్పి రంగంలో కొత్త ప్రమాణాలను సృష్టించబోతున్నాం. జీఎఫ్ఆర్పి ప్రాముఖ్యత:తక్కువ బరువు %-% అధిక బలం నిష్పత్తి, తుప్పు నిరోధకత (తీరప్రాంతాల్లో ప్రత్యేకంగా ఉపయోగకరంగా ఉంటుంది), తక్కువ మెయింటెనెన్స్ అవసరం. సులభంగా డిజైన్ చేయగలగడం, రవాణా, ఇన్‌స్టలేషన్ సౌలభ్యం, రీయూజ్ చేయగల సామర్థ్యం ఐఐటీ మద్రాస్ పరిశోధన %-%జీఎఫ్ఆర్పి యొక్క మెకానికల్ పనితీరు, దీర్ఘకాల మన్నిక, లైఫ్ సైకిల్ సస్టైనబిలిటీ అంశాలపై సమగ్ర పరిశోధన చేస్తుంది. దీనివల్ల భవిష్యత్ టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు ఇతర రంగాలకు కూడా ఉపయోగపడే కొత్త సేఫ్టీ మరియు డిజైన్ ప్రమాణాలు వెలువడే అవకాశం ఉంది. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ రవీంద్ర గెట్టు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ మాకు వాడకం ద్వారా టెలికాం టవర్స్, స్కాఫోల్డింగ్, మెట్లు, రూఫింగ్ ఎలిమెంట్స్, పార్టిషన్ వాల్ ఫ్రేమింగ్ సిస్టమ్స్ వంటి అనేక వాడకాలపై పరిశోధన చేసే అవకాశం కల్పించింది. దీని ద్వారా దీర్ఘకాల మన్నిక, స్ట్రక్చరల్ పనితీరు మరియు సస్టైనబుల్ అప్లికేషన్స్కు సంబంధించిన మోడల్స్ అభివృద్ధి అవుతాయి" అన్నారు.

## వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హాండీక్రాఫ్ట్ మేళా

- ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు - వస్తువులు
- ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు, హస్త కళలను ఆదరించడం ద్వారా కళాకారులకు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. రాబోయే పండుగల సమయంలో వస్త్రప్రియులకు నాణ్యమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఉత్పత్తి ధరలకే అందించాలనే సంకల్పంతో వనస్థలిపురంలోని వనస్థలి కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్) కు కాలనీల వాసుల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. మగువల అందానికి, పురుషుల హుందాతనానికి ప్రతీక అయిన చేనేత వస్త్రాలు, హస్త కళలను భారతీయులు, ముఖ్యంగా తెలంగాణ వాసులకు ఆసక్తి తగ్గదని వారు పేర్కొన్నారు. వనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రహదారి లోని వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. మేళాలో ఉన్న చేనేత వస్త్రాలు, వస్తువుల పట్ల వినియోగదారులు మక్కువ చూపుతున్నారని, వినియోగదారులతో మేళా సందడిగా మారిందని తెలిపారు. ఈ మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికాన్, బనరస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర అందమైన వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు విజ్ఞప్తి చేశారు.

## వైదేహినగర్ నార్త్ కాలనీలో ఓపెన్ జిమ్ పనులను పరిశీలించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలో జరుగుతున్న ఓపెన్ జిమ్ పనులను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పరిశీలించారు. డివిజన్ పరిధిలోని 9 కాలనీలలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహకారంతో దాదాపు 1,55, 00, 000/ రూపాయలతో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నామని త్వరలో 9 కాలనీలలో ఇట్టి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నట్లు ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, సెక్రటరీ రాజేందర్‌రెడ్డి, సభ్యులు నాగరాజు, రామ్‌నాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్, పిడివి ప్రసాద్, రామిరెడ్డి, చక్రధర్‌రెడ్డి, వేణుగోపాల్, కాలనీ వాసులు కెఎస్ఆర్ ఆంజనేయులు, నరసింహారావు, సీతామోహన్, ఖలీల్, వెంకటరామిరెడ్డి, అయ్యప్ప, కేతిరెడ్డి రాము, రాములు, బాబి, నూరుద్దీన్, అబ్దుల్‌రజాక్, శ్రీహరి, ఈమని కృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలి ఏరియా ఆసుపత్రిలో ఉన్న అశోక్‌కుమార్‌ను పరామర్శించిన ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్

- అశోక్‌కుమార్‌కు ఏమి జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత
- మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలించాలి
- నిరుద్యోగుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి
- అశోక్‌కుమార్ ప్రాణాలను కాపాడాలి - ఆర్. ఎస్. ప్రవీణ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం పోరాడుతున్న అశోక్‌కుమార్‌ను అరెస్టు చేసి ఏరియా ఆసుప్రతిలో చేర్పించిన పోలీసులు అతనిని ఎవరు కలువకుండా నిలువరిస్తున్నారని అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కనీసం ఐసియు కూడా లేని ఏరియా ఆసుపత్రిలో ఉంచి అతని ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపుతున్నారని అశోక్‌కుమా ర్‌కు ఏమి జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుం దని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆమరణ దీక్ష చేపట్టిన అశోక్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసి వనస్థలిపురం ఏరియా ఆసుప త్రిలో నిర్బంధించారన్న విషయం తెలుసుకున్న ఆర్. ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఆసుపత్రిని సందర్శించి అశోక్‌కుమార్‌ను పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితులు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆర్. ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్న అశోక్‌కుమార్ ఆవేదనను పాలకవర్గాలు పట్టించుకోకపోవడం మూలంగానే ఆయన దీక్ష చేపట్టారని అతనిని అరెస్టు చేసి ఆసుపత్రికి తరలించినా కూడా అతను నిరుద్యోగుల సమస్య పరిష్కారం కావాలని అలా అయితేనేతాను వైద్యానికి సహకరిస్తానని మొండికేస్తున్నాడని తెలిపారు. నిరుద్యోగుల ఆశల మీద ఏర్పడిన రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పటికైనా ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చే శారు. ఆసుపత్రిలో ఉన్న అశోక్‌కుమార్‌ను కలవడానికి నిరుద్యోగులు వస్తే వారికి అవకాశం కల్పించకపోవడం బాధాకరమన్నారు. అతని ఆరోగ్యం విషమంగా ఉందని అతన్ని మెరుగైన చికిత్స కోం మరో ఆసుపత్రికి తరలించాలని ఈ సందర్భంగా ఆర్. ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.



స్వల్ప అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ను శుక్రవారం బంజారా హిల్స్ లోని ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజు, ఆలయ ధర్మకర్త పూల నాగరాజ్ లు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు..... కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## రాంపల్లి మాజీ సర్పంచ్ డా. గంగి మల్లేష్‌కు మిస్టర్ ఇండియా ఇంటర్నేషనల్ -2025 టైటిల్ అవార్డు ప్రదానం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాంపల్లి దయారా మాజీ సర్పంచ్,ప్రముఖ సంఘ సేవకులు డా. గంగి మల్లేష్‌కు నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిధ్యాలయంలో గురువారం రాత్రి గ్లోబల్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండేషన్.,మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ,ఇన్‌ఫ్యాక్ట్ -2025 ఇంటర్నేషనల్ ఫీజు,టాలెంట్ అవార్డుల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంగి మల్లేష్‌కు డా. వంశీకృష్ణ, డా. ఏ. శ్రీనివాస్,సినీ నటి రాగిణి, తెలంగాణ ఐకాన్ మిస్ యూనివర్సల్ డా. సృజనా, సినీ నటి హీనా, నగర ట్రాఫిక్ అదనపు డి.సి.పి. రాందాస్ తేజాలుకల్సి ప్రత్యేకంగా "మిస్టర్ ఇండియా ఇంటర్నేషనల్ -2025 టైటిల్ అవార్డును అందజేసి,ఘనంగా సత్కరించి,అవార్డును అందజేసి,శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న డా. గంగి మల్లేష్ మాట్లాడుతూ తాను గ్రామీణ ప్రాంతానికి చెందినందుకు తనకు ప్రజల కష్టాలన్ని బాగా తెలుసని,తాను గతంలో రాంపల్లి దయారా గ్రామ సర్పంచ్‌గా గ్రామ ప్రజలు అందించిన సేవలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తన పేరును కేంద్ర ప్రభుత్వంకు సిఫారసు చేయడంవల్లనే, అప్పట్లో రాంపల్లి గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా,ఉత్తమ సర్పంచ్‌గా గుర్తించిందని ఆయన గుర్తుచేశారు. తాను నిరంతరం చేపట్టిన సామాజీక సేవలే తనకు నేడు పలు సంస్థలు అవార్డులను అందజేసి ,సత్కరించారన్నారు. ప్రతి వ్యక్తి ప్రజలమధ్యే ఉంటూ,వారి కష్ట సుఖాల్లో తగిన భాగస్వామ్యం అయినప్పుడే,ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని,మానవ సేవే మాధవ సేవగా భావించి,అవసరమున్న వారికి సేవలు అందిస్తేనే,తమ జన్మను సార్ధకం చేసుకోవచ్చన్నారు. ఏవరైన అనారోగ్యంకుగు రిఅయి సీరియస్‌గా ఉంటే,ఆలాంటి రోగిని తన సొంత కారులో సమీపంలోగల ఆసుపత్రికి తరలించి, ఆసుపత్రిలో చేర్పించి, వైద్య సేవలు అందిస్తుంటానని, అవసరమైన వారికి సకాలంలో అంబులెన్స్ సౌకర్యం కల్పించి,తనవంతు సేవలు అందిస్తుంటానన్నారు. సమాజంలో సాటి మనిషిని ప్రేమించినప్పుడే సమాజం ఎంతో బాగుపడుతుందని,నేడు ప్రతిది కమర్షియల్‌గా ఆలోచిస్తున్నారని,దానివల్ల సమాజంలో వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. సేవాభావంలో స్వార్థం ఉండకూడదని,స్వార్ధంవల్ల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలుగుతుందని,కష్టాల్లోనున్న వారిని ఆదుకున్నప్పుడు,సమాజంలో మంచి పేరు,ప్రతిష్టలు అనుకోకుండా వస్తాయన్నారు. ఈ సందర్భంగా గంగి మల్లేష్‌కు అవార్డును అందజేసిన పలువురు ముఖ్య అతిథులు ప్రత్యేకంగా గంగి మల్లేష్‌ను అభినందించి, మరింత సామాజీక సేవలు అందించి, అందరిని ఆదరణను పొందాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతస్థాయి అవార్డులను అందుకోవాలని గంగి మల్లేష్‌ను మనసారా దీవించారు.

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసిన మూసినది తీరం రజక సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూసినదితీరంలోని బెడ్‌లో తమకు కేటాయించిన 20 గుంటల స్థలాన్ని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ,ఈ.వో.,ఇన్‌స్పెక్టర్‌లుకల్సి ఇతర వర్గానికి చెందిన ఏడుగురికి కేటాయించి, అట్టి స్థలంలో అక్రమంగా షెడ్ల నిర్మాణానికి తగిన అనుమతి ఇచ్చిన దేవాదాయ శాఖ అధికార,సిబ్బందిమీద కఠిన చర్యలు తీసుకుని,తమకు తగిన న్యాయం చేయాలంటూ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మూసినది తీరం రజకులు మణికొండ విష్ణు,మణికొండ బాలమ్మల ఆధ్వర్యంలో సి.పి.ఐ. పార్టీ సీనియర్ నాయకుడు వాసం కుమార్, రజక సంఘం నేతలు సీమల ఆశోక్,సీమల బాబు, సీమల జ్ఞాని పహిల్వాన్,సీమల ప్రేమ్‌కుమార్,సత్య నారాయణ,శ్యామ్‌లుకల్సి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖనుకల్సి వినతిపత్రం అందజేశారు. ఈ భూమి విషయంపై 2022లో డబ్ల్యు.పి. నెం.20883 ప్రకారం హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, దేవాదాయ శాఖ అధికారులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి,తమకు చెందిన స్థలాన్ని ఇతరులకు కేటాయించారని రజకులు రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పందించి, కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ రాసిన లేఖపై , పూర్తి విచారణ జరిపిస్తామని,ఈ స్థలంను ఇతర వర్గాలకు లీజుకు కేటాయించడంలో తమ శాఖ అధికార,సిబ్బంది ఏమాత్రం తప్పుడు నిర్ణయం తీసుకున్న,వారిమీద శాఖపరమైన చర్యలు తీసుకుని,బాధితులకు న్యాయం చేస్తానని మూసినది తీర రజకులకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తగిన హామీ ఇచ్చారు. ప్రారంభంలో రజక సంఘం నేతలు,సి.పి.ఐ. నేత వాసం కుమార్ ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# లంగ్ ట్రాన్స్ ప్లాంట్‌లో అగ్రగామిగా గ్లెనీగల్స్ హాస్పిటల్స్

## 15 రోజుల్లోనే మూడు అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతం

అమీర్ పేట,మేజర్ న్యూస్:గ్లెనీగల్స్ హాస్పిటల్స్ భారతదేశ వైద్య చరిత్రలోనే నూతన అధ్యాయాన్ని లిఖించింది.ఆధునిక వైద్య శాస్త్ర చికిత్సలను అందిపుచ్చుకుంటూ 15 రోజుల వ్యవధిలోనే మూడు క్లిష్టమైన లంగ్ ట్రాన్స్ ప్లాంట్స్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామని ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శస్త్ర చికిత్సలు హైదరాబాద్,చెన్నై,మరియు బెంగళూరు నగరాలలో నిర్వహించామన్నారు.టీబీ కారణంగా దెబ్బతిన్న ఊపిరితిత్తులు,లివర్ ట్రాన్స్ ప్లాంట్ తర్వాత ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారికి లంగ్ ట్రాన్స్ ప్లాంట్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించామన్నారు.అవయవ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణుల బృందం,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఘనతను సాధించగలిగామన్నారు.శస్త్ర చికిత్స తర్వాత ముగ్గురు రోగులు పూర్తిగా కోలుకున్నారని,డిశ్చార్జ్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ ఆధునిక ప్రక్రియలకు డాక్టర్ బాలసుబ్రమణ్యం గోవిని నాయకత్వం వహించారు.సంక్లిష్టమైన వ్యాస్కులర్ మరియు బ్రాంకియల్ అనస్టోమోసిస్ సవాళ్లతో కూడిన కేసులను మూడు గంటల కంటే తక్కువ సమయంలోనే పూర్తి చేశారు.దాత అవయవం సకాలంలో సమన్వయం చేయడం,వేగవంతమైన రవాణా వ్యవస్థ ఏర్పాటు,ఇస్కిమిక్ సమయాన్ని ఘననీయంగా తగ్గించి రోగి మనుగడ అవకాశాన్ని పెంచడానికి ఈ బృందం 600 కిలోమీటర్ల పైగా ప్రయాణించింది.లీడ్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ బాలసుబ్రమణ్యం గోవిని మాట్లాడుతూ రికార్డు సమయంలో సంక్లిష్టమైన అనస్టోమోసిస్ ను పూర్తి చేయడం మా శస్త్ర చికిత్స నైపుణ్యం మరియు సమిష్టి పట్టుదలకు నిదర్శనం అన్నారు.డాక్టర్ అపర్ జిందాల్ మాట్లాడుతూ వ్యక్తిగతంగా ఎంతో బాధ



అనుభవిస్తూ కూడా సాటివారి ప్రాణాలు కాపాడేందుకు ధైర్యం మరియు కరుణతో స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే అమూల్యమైన అవకాశాన్నిచ్చిన దాతల కుటుంబాలకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.వారి నిస్వార్థ సేవ మరొకరి ప్రాణాలు కాపాడడమే కాదు దాదాపుగా ఆశలు వదులుకున్న మొత్తం కుటుంబాన్ని నిలబెట్టగలిగారన్నారు.పల్మోనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ మాట్లాడుతూ శస్త్ర చికిత్సలు విజయవంతం అవ్వడానికి సర్జన్లు,శస్త్ర చికిత్స నిపుణులు,అనస్తీసియా నిపుణుల బృందం మరియు సహాయక సిబ్బంది సమిష్టి కృషి ఇందుకు కారణమన్నారు.ప్రతి రోగి ఆక్సిజన్ లేకుండా తిరిగి ఇంటికి వెళ్ళి,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించేలా చేయడమే మా లక్ష్యం అన్నారు.

# ఆకెరా ఆర్కిడ్ ప్రపంచపు తొలి పుష్పాకార సోలిటైర్ వజ్రం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వజ్రాభరణాల ప్రపంచంలో కొత్త చరిత్ర రాసిన ఆకెరా జ్యువెలరీ, ప్రపంచంలోనే తొలి పుష్పాకార సోలిటైర్ వజ్రం ఆకెరా ఆర్కిడ్ ను ఆవిష్కరించింది. 300కిపైగా సున్నితమైన కట్స్‌తో తీర్చిదిద్దిన ఈ వజ్రం కేవలం మెరుపుతోనే కాకుండా, డిజైన్ నైపుణ్యం కలయికతో పరిశ్రమకు విప్లవాత్మక ఆవిష్కరణగా నిలిచింది. 2023లో ఆవిర్భవించినప్పటి నుంచి వినూత్న ఆలోచనలతో, ఆధునిక రూపకల్పనలతో ప్రత్యేకత సాధించిన ఆకెరా, ఈ కొత్త ఆవిష్కరణతో మరొకసారి తన ప్రత్యేక ముద్ర వేసింది. ఈ సందర్భంగా ఆకెరా భాగస్వామి, సినీ నటి టాప్సీ పన్ను మాట్లాడుతూ "ఆకెరా అంటే ఆవిష్కరణ, నాణ్యత, అందం. 'ఆకెరా ఆర్కిడ్' రూపంలో వజ్రాభరణాల ప్రపంచంలో మరొక అద్భుతాన్ని అందించింది. ఇది కేవలం జ్యువెలరీ కాదు, వినూత్నతకు ప్రతీక" అని పేర్కొన్నారు. వినియోగదారులు అసలైన 'ఆర్కిడ్ సోలిటైర్'ను సులభంగా గుర్తించేందుకు ప్రత్యేక లోగో లేజర్‌తో చెక్కబడటం, అలాగే ఈ కట్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన సర్టిఫికేట్‌తో అందించడం ద్వారా ప్రామాణికతకు పూర్తి హామీ ఇస్తోంది. ప్రపంచవ్యాప్తంగా డిజైనర్లు, వజ్ర వ్యాపారులు ఈ ఆవిష్కరణపై విశేషంగా స్పందిస్తున్నారు. వజ్ర కటింగ్‌లో కొత్త ప్రమాణాలను సృష్టించిందని అభినందనలు కురిపిస్తున్నారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ "మేము ఎల్లప్పుడూ హద్దులు చెరిపే ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్నాం. మహిళలు అత్యుత్తమ నాణ్యత గల వజ్రాభరణాలను పొందాలి అన్నది మా లక్ష్యం. 'ఆకెరా ఆర్కిడ్'కు వినియోగదారుల నుంచి వస్తున్న ప్రీ-బుకింగ్ స్పందన అద్భుతంగా ఉంది" అని తెలిపారు.ఇంటర్నేషనల్ జెమోలాజికల్ ఇనిస్టిట్యూట్ సీఈఓ టెహ్మాస్ప్ ప్రింటర్ మాట్లాడుతూ "ఆకెరా ఆర్కిడ్ నిజంగా వజ్ర కటింగ్‌లో చారిత్రాత్మక ముందడుగు. పరిశ్రమలో కొత్త ప్రమాణాలను సృష్టించిన ఆవిష్కరణ" అని అభిప్రాయపడ్డారు.రింగులు, చెవి రింగులు, పెండెంట్లు, బ్రేస్‌లెట్లు, హారం, అలాగే మాంగ్‌టిక్కా వరకు విస్తరించిన ఈ సిగ్నేచర్ కలెక్షన్ 18 క్యారెట్ పసిడి పైన అత్యుత్తమ నాణ్యత గల వజ్రాలతో అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఆకెరా దేశవ్యాప్తంగా 19 స్టోర్లలో ఈ కొత్త కలెక్షన్ లభిస్తోంది. లిసా ముఖేద్కర్, కుమార్ సౌరభ్ స్థాపించిన ఆకెరా, ఇండియాలో ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ రంగంలో అగ్రగామిగా ఎదిగి, ఆధునిక మహిళల విశ్వాసాన్ని గెలుచుకుంది.

## పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ఘనంగా మోర్డ్-గ్లోబల సేవా ఫౌండేషన్ల ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవ వేడుకలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో గురువారం రాత్రి మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ,గ్లోబల్ సేవా ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మోర్డ్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. అండేకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలోని ఏ దేశాల్లో చూసిన యుద్ధ వాతావరణ వార్తలే వినిపిస్తున్నాయని ఆయన చెప్పారు. రష్యా-ఉక్రెయిన్‌లమధ్య రెండు సంవత్సరాలుగా యుద్ధం కొనాసగుతూనే ఉందని,దీనికితోడు నేడు ఇజ్రాయిల్-పాలస్తీనా దేశాలమధ్యకూడ యుద్ధం కొనసాగడంవల్ల,అక్కడి ప్రజలు అర్ధాకలితో అలమటించే దుస్థితి నెలకుందని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. ఇరు దేశాలమధ్య నెలకున్న యుద్ధాలవల్ల దేశ ఆర్థిక అభివృద్ధి ఎంతో ఛిన్నబిన్నం కావడంతప్పా,వాటివల్ల ఏలాంటి ఉపయోగంలేదని,దీనివల్ల తీవ్రంగా నష్టాపోయేది ఆ దేశ సామాన్య ప్రజలేఅని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో కృషి చేస్తున్న స్వచ్ఛంధ సంస్థలకు ప్రపంచ శాంతి పురస్కారం అవార్డులను ముఖ్య అతిథులు అయిన వంశీ కృష్ణ,నగర ట్రాఫిక్ అదనపు డి.సి.పి. రాందాస్ తేజా,సినీ నటి రాగిణి,లలిత, సృజన,ప్రియాంక,మిస్ ఇండియా మీనుసింగ్, మూసా రిఖాన్, హీనా భాటియా,డా. పంకజ్ కత్‌వాని, దివ్యతాప, డా. సిద్దేశ్వర్‌లచేత అవార్డులను అందజేశారు.

# రిజర్వేషన్ల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గిరిజన, బంజారాలకు రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని బంజారా గాంధీ, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచందర్ నాయక్, బంజారా భారత్ జాతీయ చైర్మన్ జగన్నాయక్ ఇస్లావత్, జాతీయ కన్వీనర్ నాగమణి నాయక్, ప్రేమ్ కుమార్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 21న ఉదయం 11 గంటల నుంచి హైదరాబాద్, నెక్లెస్ రోడ్డులోని ప్రసాద్ ఐమాక్స్ సమీపంలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ చరిత్రలో 1956 నుంచి 1976 వరకు బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఎస్టీ రిజర్వేషన్లు అందక దాదాపు 20 సంవత్సరాలు తాము నష్టపోయామని అన్నారు. 108/1976 పార్లమెంట్ చట్టం ద్వారా తెలంగాణ బంజారా, లంబాడి, ఎరుకల తెగలను ఎస్టీలుగా గుర్తించి రిజర్వేషన్లను నాటి ప్రధాని ఇందిరాగాంధీ కల్పించిందని గుర్తు చేశారు. బంజారాల అభివృద్ధికి బాటలు వేసిన స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గుర్తుగా ఆమె విగ్రహానికి పూల అలంకరణ, ఇందిరా బంజారా జ్యోతి వెలిగించి వేడుకలను నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బంజారా ఎంపీ, ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ, ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొంటారని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్ ఫలాలను అందుకుంటున్న బంజారా బిడ్డలు, కవులు, కళాకారులు ,గాయకులు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బంజారా భారత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల పోస్టర్ ను వారు ఆవిష్కరించారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



బోరబండ, మేజర్న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, ఎర్రగడ్డ డివిజన్, కల్పతరు భరత్నగర్ రోడ్డులో రూ. 40 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. సిఎం రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో ఇన్చార్జి మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇన్చార్జి చైర్మన్లు తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటీవ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్రెడ్డి, వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్రెడ్డి, ఇర్దూ అకాడమీ చైర్మన్ తాహర్బిన్ హమ్దాన్ సహకారంతో రూ. 40 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రమేష్ నాయక్ ఎస్టి సెల్ స్టేట్ కో-ఆర్డినేటర్, టిపిసిసి రవి గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ సలామ్ యాఫై హనుమంత్రావు, వాసవీ బృందావనం అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ హనుమంతు నాయుడు పాల్గొన్నారు.

# గురువుల పాత్ర ఉన్నతమైనది

- తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు జీవితాన్నిస్తారు..
- శేరిలింగంపల్లి ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ రాగం ఆధ్వర్యంలో గురుపూజోత్సవం







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని, తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్నిస్తారని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్పొరేటర్ రాగం సరస్వతి దేవి పటానికి, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి జ్యోతిజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఐడి కార్డులను పంపిణీ చేసి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి షీల్డ్ లను బహూకరించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదివిన చదువుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గురువులతో ప్రతి విద్యార్థి అంకిత భావంతో ఉండాలన్నారు. చదువు చెప్పేవాళ్లు మాత్రమే కాదని, సన్మార్గంలో నడిపించే ప్రతి ఒక్కరూ గురువులేనని అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు మాజీ కౌన్సిలర్లు సోమదాస్, వీరేశం గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పీ.ఆర్.టీ.యూ టీ.ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బలవంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు బసవలింగం, వసుంధర, శైలజ, పి.ఆర్.టి.యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్రెడ్డి, కర్ణ, పీ.ఈ.టీ టీచర్ కేశవరెడ్డి, వీరేశం, ఎంపీపీ ఎస్ గోపినగర్ హెచ్ఎం శివరాజ్, ఎంపీపీఎస్ సురభి కాలనీ హెచ్ఎం పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారి, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి మంది మహిళలకు చీరల పంపిణీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట, రాజీవ్ గృహకల్పలో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) ఆధ్వర్యంలో శుక్రవారం 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక, గనుల శాఖామంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్రెడ్డి రాంరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్ డైమండ్ అధినేత పల బట్ల ఆనంద్లు పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థికి రూ.5000 స్కాలర్ షిప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కే. సరిత, శ్రీదేవి, అరుణ, రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, సరిత, వీణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పితాని శ్రీనివాస్, అంజాద్, లక్ష్మణ్, రజకసంగం రాష్ట్ర మహిళా అధ్యక్షులు పెదలంక నవ్య, లక్ష్మారెడ్డి, దాబా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్పల్లి తండా ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత 37 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన ప్రధానోపాధ్యాయులు సక్రు సబవత్ ఉద్యోగ విరమణ అభినందన సభలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విధి నిర్వహణలో విద్యార్థులకు అందించిన సేవలే సమాజంలో మంచి గుర్తింపు ఇస్తాయని అన్నారు. సర్కారు బడిలో అర్హతలున్న ఉపాధ్యాయులతో కార్పొరేట్కు ధీటుగా నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్ సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, నరసింహారావు, శేఖర్, సుమన్, తిరుపతి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీను, రాజు, కృష్ణ నాయక్, గోవింద్, విజయ్, కళ్యాణ్, విశాల్ సింగ్ స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనసురాబాద్లో సేవాపక్షం స్వచ్ఛభారత్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మనసురాబాద్ డివిజన్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో డివిజన్ ఓబీసీ మోర్చా, డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సేవపక్షం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజయ్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి విజన్ కు పూర్తిగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు మంగారెడ్డి, ఓ బి సి మోర్చా డివిజన్ అధ్యక్షులు పందుల ప్రవీణ్ కుమార్ గౌడ్, లింగాచారి, అమరేష్ ముదిరాజ్, ఏంజాల జగన్, శ్రీధర్ గౌడ్, నాంపల్లి రామేశ్వర నూకల పద్మా రెడ్డి, పద్మా రెడ్డి, ప్రమోద్ రెడ్డి, సాయిరాం గౌడ్, జయ తేజ చౌదరి, వెంకటరమణ గౌడ్, కవితా రెడ్డి, అనిత రెడ్డి, విజయ్ కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 3వ ఏ హెచ్ పి ఐ లీడర్‌షిప్ సమ్మిట్ ప్రారంభం

## హై-టెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం స్థిరమైన ఆరోగ్య సంరక్షణపై దృష్టి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: "హై-టెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం" అనే అంశంపై జాతీయ స్థాయిలో జరిగే రెండు రోజుల 3వ అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ ఈరోజు బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్ దెక్కన్‌లో ప్రారంభమైంది.
ఈ సమ్మిట్‌లో ఆరోగ్య రంగం, విధానాలు, పరిశ్రమలకు చెందిన ప్రముఖులు పాల్గొని, ప్రజలకే ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వం,ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణకు కావలసిన వ్యూహాలు గురించి చర్చించారు. ఈ ప్రారంభ చర్చలకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా పాట్రన్ డాక్టర్ అలెగ్జాండర్ థామస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ప్రొఫెసర్ రంగారెడ్డి ప్రజలే ముందుగా ఉండే నాయకత్వం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా హైలైట్ చేశారు.
ప్రారంభ సమావేశంలో, కిమ్స్ హెల్త్ హాస్పిటల్స్ చైర్మన్, క్లినికల్ అడ్వైజర్ ఆఫ్ క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ ,ఏ హెచ్ పి ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఐ.సహదుల్లా, మాట్లాడుతూ, ఆరోగ్యరంగంలో అనుకూలమైన, కరుణతో కూడిన నాయకత్వం అవసరాన్ని గుర్తు చేశారు.ఆరోగ్య సంరక్షణ రంగం వేగంగా మారుతోంది. ఈ మార్పులకు నాయకులు చురుకుగా స్పందించాలి. సాంకేతికత రోగులను పరీక్షించే, చికిత్స చేసే, సంరక్షించే విధానాన్ని పూర్తిగా మార్చేసింది. కానీ, ఆవిష్కరణలు ఎప్పటికీ సానుభూతిని మించకూడదు. సాంకేతికంగా ముందంజలో ఉండి, ఆర్థికంగా స్థిరంగా, అదే సమయంలో మానవీయ విలువలతో నిండిన ఆరోగ్య వ్యవస్థను నిర్మించడం మన బాధ్యత. మానవ స్పర్శ, రోగి విశ్వాసం కాపాడకపోతే ఆరోగ్య సంరక్షణలో నిజమైన పురోగతి సాధ్యం కాదు,"అని ఆయన స్పష్టం చేశారు. ఆర్థిక స్థిరత్వంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ, "భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ స్థిరత్వం ఒక్కరాత్రికే ఏర్పడదు. ఇది గత అనుభవాల నుండి నేర్చుకున్న పాఠాలు, భవిష్యత్తు కోసం ధైర్యవంతమైన సంస్కరణలతోనే సాధ్యమవుతుంది. ఇప్పటి వరకు ఎన్నో అద్భుతమైన పురోగతులు ఉన్నా, రోగులు ఇంకా పెరుగుతున్న వైద్య ఖర్చులు, నిపుణుల కొరత, విభజిత ఆరోగ్య వ్యవస్థల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యానికి చికిత్స ఇవ్వడం మాత్రమే కాకుండా, ప్రతి రోగికి అందుబాటులో ఉండే, ఆర్థికంగా భారం కాని, గౌరవం, నమ్మకం కలిగిన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్మించడం నిజమైన పురోగతి. దీనికి వైద్య విద్యలో పెట్టుబడులు పెట్టాలి, సాంకేతికత%-%డేటాను సమర్థంగా ఉపయోగించుకోవాలి, సేవల డెలివరీ వ్యవస్థను బలోపేతం చేయాలి. అలా చేస్తేనే రాబోయే తరాలకు భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ స్థిరంగా, అర్థవంతంగా ఉంటుంది" అని ఆయన తెలిపారు. డాక్టర్ సంజీవ్ సింగ్ (అమృత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఫరీదాబాద్) మరియు డాక్టర్ దేవి శెట్టి (ఛైర్మన్,వ్యవస్థాపకుడు, నారాయణ హెల్త్)సహా పలువురు నిపుణులు ఆదాయ చక్రం మెరుగుదల, వినియోగ సమీక్షా సాధనాలు, అందరికీ అందుబాటులో ఉండేలా స్కేలబుల్ హెల్త్‌కేర్ మోడళ్లపై తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ రెండు రోజుల సమ్మిట్‌లో సాంకేతికత, పాలన, స్థిరత్వం కలగలిపి, రోగుల్ని కేంద్రంగా పెట్టిన నాయకత్వంపై కొత్త ఆలోచనలకు మార్గం సుగమమవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆందోళనలకు సిద్ధమవుతామన్న ఆరెకటికలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆరెకటికలను బిసి( డి) జాబితా నుంచి ఏ జాబితాలోకి చేర్చి న్యాయం చేయాలని ఆరెకటిక అభివృద్ధి సంఘం నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు భూంపల్లి అశోక్ ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. తమకు వైన్స్ టెండర్లలో 30 శాతం కల్పించాలని, రూ .500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, మేకల మండీలను ఆధునీకరణ, ఇంటిగ్రేటెడ్ మటన్ మార్కెట్ లపై పూర్తి హక్కుల కల్పన, యాక్సిడెంట్ ఇన్సూరెన్సును తమకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే దసరా తర్వాత ఆమరణ నిరాహార దీక్షను ఆరెకటిక నేతలతో కలిసి చేపడతానని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కే సందీశ్వర్, ఉపాధ్యక్షులు నాగ శేషు, వెంకటేశ్వర్ జి ,దినేష్ , నరేందర్ జి, శివప్రసాద్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం




ఎల్బీనగర్, మేజర్ న్యూస్ :భారత ప్రభుత్వం యొక్క ఆయుష్ మంత్రిత్వ శాఖ లోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్తుకు చెందిన నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డి అన్నారం -10 వ ఆయుర్వేద దినోత్సవం(23 సెప్టెంబర్) వేడుకలను పురస్కరించుకుని ఆయుర్వేద దినోత్సవం -2025 థీమ్ "ప్రజల ఆరోగ్యానికి, భూగ్రహ శ్రేయస్సు కోసం ఆయుర్వేదం "2. పోషణ మహోత్సవం, థీమ్ "సరైన పోషకాహారం- ఆరోగ్యకరమైన జీవితం", స్వాస్థ్య నారీ- సశక్త్ పరివార్ అభియాన్-2025 " ఆరోగ్యవంతమైన మహిళ- శక్తివంతమైన కుటుంబము. ఈ మూడు కార్యక్రమాలను ముగ్గుల రూపంలో (రంగోలి) ప్రజలలో అవగాహన పెంచేందుకు, చైతన్య పరిచేందుకు సృజనాత్మకముగా తెలియజేసేందుకు ఈ ప్రదర్శనను ముగ్గుల రూపంలో (రంగోలి) పోటీలను నిర్వహించారు. దీనిలో సంస్థలోని వైద్యులు ఉద్యోగినులు సిబ్బంది ఏడు టీములుగా పాల్గొని ముగ్గుల రూపంలోవారి యొక్క సృజనాత్మకతను ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్ఐఐఎంహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఇన్చార్జ్)డాక్టర్ జి. పి. ప్రసాద్ మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలి-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్‌నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో 1గం. పుస్తకం చదువుతూ గడిపారు. ఆయన పక్కనే నిరుద్యోగులు చదువుతూ కూర్చున్నారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రీడింగ్ అనంతరం ప్రసంగించారు.విద్యార్థులకు ధైర్యం, మద్దతు కోసం తాను లైబ్రరీకి వచ్చి విద్యార్థులతో కల్సి చదువుకోవడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగుల కోసం ఉద్యమాలు ,నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యమకారులకు ఆర్ఎస్ మద్దతు పలికారు.లైబ్రరీకి రావడానికి పోలీసుల అడుపడటం దారుణమని ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎవరికైనా ఎక్కడికైనా వెళ్ళే స్వేచ్ఛ, మాట్లాడే స్వేచ్ఛ ఉంటుందని ప్రవీణ్‌కుమార్ అన్నారు.ప్రభుత్వం నోటిఫికేషన్లు వేయాలని, గ్రూప్1 ఫలితాలు రద్దుకావడం విచారకరమని,గ్రూప్1 లొసుగులపై కమిషన్ వేయాలని కోరారు. ప్రతి చోట పోలీసులను పెట్టడం చేస్తే విద్యార్థులు తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలని ఆయన ప్రశ్నించారు .దసరా లోపు ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. 1గంట సేపు లైబ్రరీలో లైఫ్ లాంగ్ మేనేజ్‌మెంట్- అనే పుస్తకాన్ని చదివినట్లు తెలిపారు.. పుస్తకాలు చదవడం కష్టమన్నారు. 4 లేదా 5సంవత్సరాలు నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పుస్తకాలు చదువుతున్నారని, 1గంట సేపు పుస్తకం చదవడం కష్టం ఉందని, రోజుకు 16గం.లు పుస్తకాలు చదువుతున్న విద్యార్థుల కృషి,శ్రమ ,ఏకాగ్రత గొప్పదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నరేశ్, నవీన్, మధు, అనిల్,మౌర్యా,దాసు, అజీజ్,, సోను, సుమేధ -ఆర్ఎస్ ప్రవీణ్ స్వేరో బృందం పాల్గొన్నారు.

# కాలేజీలో ముందస్తు బతుకమ్మ వేడుకలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. కళాశాల సాంస్కృతిక కోఆర్డినేటర్ అపర్ణ చతుర్వేది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అధ్యాపకులు రమాదేవి, నాగేంద్ర, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహా, ఎన్నెసి కోఆర్డినేటర్ ధనరాజ్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0ను స్వాగతించిన సౌత్ ఇండియన్ సిమెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్

-కొత్త జీఎస్టీ విధానం పరిశ్రమ, పెట్టుబడిని ఉత్తేజపరుస్తుందని స్కీమా -గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలకు ప్రోత్సాహం అందుతుందని వెల్లడి

SICMA
SOUTH INDIAN CEMENT MANUFACTURERS' ASSOCIATION

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: సౌత్ ఇండియన్ సిమెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ జీఎస్టీ 2.0 ను స్వాగతిస్తున్నట్లు అధికారికి ప్రకటన వెలువరించింది. వస్తు సేవల పన్నును తగ్గించే మైలురాయి నిర్ణయాన్ని తీసుకున్నందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లకు ఎస్ఐసీఎంఏ తరఫున కృతజ్ఞతలను తెలిపారు. ఈ కొత్త జీఎస్టీ విధానం ద్వారా, సిమెంట్‌పై జీఎస్టీని 28% నుండి 18%కి తగ్గించడం గృహనిర్మాణం,మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఎస్ఐసీఎంఏ వెల్లడించింది. ఈ చర్య నిర్మాణ ఖర్చులను తగ్గించి, వ్యక్తిగత గృహ నిర్మాణదారులు, సరసమైన గృహ ప్రాజెక్టులు, ప్రజా మౌలిక సదుపాయాల చొరవలకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రశంసించింది. ఇది ప్రభుత్వ హౌసింగ్ ఫర్ ఆల్ మిషన్‌కు మద్దతు ఇస్తూ, పట్టణ, గ్రామీణ భారతదేశంలో సమతుల్య వృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. అలాగే, సవరించిన ఈ జీఎస్టీ విధానం ద్వారా డిమాండ్ మరింత పెరగడంతో పాటు పెట్టుబడులను పెంచి, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ఎస్ఐసీఎంఏ విశ్వసిస్తున్నట్లు పేర్కొంది. ఈ సంస్కరణ, దేశ నిర్మాణంలో సిమెంట్‌కి ఉన్న కీలక పాత్రను గుర్తిస్తూ, సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని, సమ్మతి భారాలను తగ్గించడం ద్వారా ఫార్మల్ సెక్టార్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. కాబట్టి, స్కీమా సభ్యులు ఈ జీఎస్టీ సంస్కరణకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త విధానం ప్రభావవంతంగా అమలు చేయడం కోసం వాటాదారులతో కలిసి పనిచేయడానికి నిబద్ధతతో ఉన్నట్లు తెలిపారు. భారతదేశ అభివృద్ధికి దోహదపడుతూ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేయడంలో భాగస్వాములవుతామని సౌత్ ఇండియన్ సిమెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఐ.గోపీనాథ్ వెల్లడించారు.

## స్థానిక కొంపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ బ్రాంచ్‌లో వైభవంగా అంబరాన్ని అంటిన దసరా, బతుకమ్మ సంబరాలు





కొంపల్లి,మేజర్ న్యూస్ : దసరా పండుగ ఎలా వచ్చింది ఆ ఉత్సవం యొక్క ప్రత్యేకతను రామాయణం నాటిక ద్వారా కన్నులకు కట్టినట్లుగా విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు దాండియా నృత్యంతో, పాటలతో,శ్లోకాలతో,మన సంస్కృతిని వైభవాన్ని ఇనుమడింప చేశారు. ఈ వేడుకల్లో శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి జోన్ ఏజీఎం శ్రీనివాస రావు పాల్గొని బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను చిన్నారులకు తెలపడం గమనార్హం. తెలంగాణ రాష్ట్ర మహిళల సంస్కృతికి ప్రతీక బతుకమ్మను కొంపల్లి-5 శాఖలో ప్రిన్సిపల్ నాగమణి ,ప్రైమరీ ఇంచార్జ్ వాసవి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ విజయ,పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినిలు పాల్గొని వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మను తయారు చేశారు. పూలతో పేర్చిన బతుకమ్మను తీసుకొని పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ ఆటపాటలతో తెలంగాణ కీర్తిని కనబరిచారు. ఈ ముందస్తు వేడుకల్లో కొంపల్లి జోన్ ఏ.జి.యం లు కె.శ్రీనివాసరావు, జి.రమణా రావు,పాఠశాల ప్రిన్సిపల్స్ నాగమణి, చందు, హై స్కూల్ కోఆర్డినేటర్ రవి,ప్రైమరీ కోఆర్డినేటర్ అన్నపూర్ణ,డీన్ గోవింద్, ఐపీఎల్ ఇన్చార్జి సీతారాం, ఎంపీయల్ ఇంచార్జి సందీప్, ఐకాన్ ఇంచార్జి రాములు , సి బ్యాచ్ ఇంచార్జి బాలరాజు ప్రైమరీ ఇన్చార్జి వాసవి ప్రీ ప్రైమరీ ఇన్చార్జి విజయ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని పండుగ వాతావరణం నెలకొల్పారు.

## పొన్నం నారాయణ గౌడ్ అరెస్టు అప్రజాస్వామికం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తాళ్ల రాంపుర్ లో కల్లుగీత వృత్తిదారుల కుటుంబాలపై విలేజ్ డెవలప్మెంట్ కమిటీ (విడిసి)ల ఆగడాలను నిరసిస్తూ, వారికి అండగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం నారాయణ గౌడ్ ను నిర్మల్ పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈత వనాలను ధ్వంసం చేసి గౌడుల పై భౌతిక దాడులు చేసి,వారి ఆస్తులను ధ్వంసం చేసిన విడిసి సభ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవస్థను రద్దు చేయాలని ,గీత వృత్తిదారుల పైన వారి అరాచాకాలను ప్రభుత్వం అరికట్టాలని కోరారు.అప్రజాస్వామ్యమిక విడిసిల వ్యవస్థల నుంచి కుల వృత్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అరెస్ట్ అయిన పొన్నం నారాయణ గౌడ్ , ఇతర గౌడ సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయలని కోరారు. లేకుంటే తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గనికి చెందిన సీ ఎం రిలీఫ్ ఫండ్లబ్ధిదారులకు 55 మందికి 18 లక్షల 9వేల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఠా గోపాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మూట జయసింహ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం రాకేష్ కుమార్, టి శంకర్ ముదిరాజ్, వై శ్రీనివాస్, కొండ శ్రీధర్ రెడ్డి, బల్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు పోతుల శ్రీకాంత్, దామోదర్ రెడ్డి, సురేందర్, సాయికుమార్, ముఠా నరేష్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ బిఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్‌తో మెరిసిన శ్రీనివాస్ తిపిరిశెట్టి - అభినందించిన ఎంపీ ఈటల రాజేందర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : న్యూఢిల్లీకి చెందిన ప్రపంచ సంప్రదాయ , పర్యావరణ పరిరక్షణ సేవా సంస్థ (డబ్ల్యూ సి ఏ ఇ పి సి)వారు శ్రీనివాస్ తిపిరిశెట్టికి గౌరవ డాక్టరెట్ అవార్డును అందజేశారు. శుక్రవారం తాను సాధించిన డాక్టరేట్ ను మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారి చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉన్నట్టు తెలిపారు.ప్రపంచ సంప్రదాయ మరియు పర్యావరణ పరిరక్షణ సేవా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం సామాజిక, సేవా రంగాల్లో సేవా దృక్పథంతో కార్యక్రమాలు చేస్తున్న వివిధ సామాజిక ఉద్యమ నాయకుల సమాచారం సేకరించి ఎంపిక చేస్తారని తెలిపారు. అటువంటి వారికి సమాచారం అందించి దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ సామాజిక ఉద్యమ నాయకులు పంపిన దరఖాస్తులను పరిశీలన చేసి సంస్థ నియమాల ప్రకారం సేవలు చేసిన సామాజిక ఉద్యమకారులకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్రము నుండి శ్రీనివాస్ తాను చేసిన సేవలు, ఆధారాలతో సంస్థకు దరఖాస్తు చేయడం జరిగింద నీ, వాటిని పరిశీలన చేసిన సంస్థ 2025 సంవత్సరమునకు తెలంగాణ రాష్ట్రము నుండి శ్రీనివాస్ తిపిరిశెట్టి గత 25 సంవత్సరముల నుండి వివిధ సామాజిక రంగాల్లో చేసిన సామాజిక సేవలు గుర్తించి గౌరవ డాక్టరెట్ అవార్డు ను గత నెల 28 న ప్రగటించడం జరిగిందని చెప్పారు.

నేరుగా న్యూ ఢిల్లీ రావాలసిందిగా కోరారు. సమయ భావం వల్ల సంస్థ కార్యాలయం వెళ్లలేని వారికి నేరుగా పోస్ట్ ద్వారా తమ నివాసానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.గౌరవ డాక్టరెట్ అవార్డు పొందిన శ్రీనివాస్ తిపిరిశెట్టికు కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్ ఇనోర్బిట్ మాల్‌లో లైఫ్‌స్టైల్ దసరా కలెక్షన్ ప్రారంభం

కొండాపూర్ మేజర్ న్యూస్ : పండుగ సీజన్ సందడిని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు లైఫ్‌స్టైల్ తన కొత్త దసరా కలెక్షన్‌ను హైదరాబాద్‌లోని ఇనోర్బిట్ మాల్‌లో ప్రారంభించింది. సరికొత్తగా రినోవేట్ చేసిన 43,700 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ ఆధునిక లేఅవుట్, రిఫ్రెష్ బ్రాండ్ ఐడెంటిటీ, 300కి పైగా జాతీయ-అంతర్జాతీయ బ్రాండ్లను ఒకేచోట అందించి వినియోగదారులకు వినూత్న అనుభవాన్ని అందిస్తోంది. ఆవిష్కరణ కార్యక్రమంలో నటి పూజా హెగ్డే లైఫ్‌స్టైల్ ప్రత్యేక దసరా ఎత్నిక్ కలెక్షన్‌ను ఆవిష్కరించారు. మెలాంజ్ మరియు యువత ఫ్యూజన్ స్టైల్స్‌తో కూడిన ఈ పండుగ కలెక్షన్‌లో జర్దోసి ప్రేరణతో రూపొందించిన ఎంబ్రాయిడరీలు, క్లిష్టమైన డోరి పనితనం, పురాతన బంగారు సీక్విన్స్, పూసల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కుర్తాలు, ఎత్నిక్ సెట్‌లు, కోర్డ్ సెట్స్, డ్రెస్సులతో సీజనల్ షేడ్స్ స్పైసీ రస్ట్, రాయల్ పర్పుల్, డీప్ మోచా వంటి రంగుల్లో వినూత్నతను ప్రతిబింబిస్తోంది. దేవ్ అయ్యర్, సి ఈ ఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, లైఫ్‌స్టైల్ మాట్లాడుతూ: "హైదరాబాద్‌లోని కొత్తగా పునరుద్ధరించబడిన ఇనోర్బిట్ మాల్ స్టోర్‌లో దసరా కలెక్షన్‌ను ఆవిష్కరించడం మాకు ఆనందంగా ఉంది. ఈ కలెక్షన్ సాంప్రదాయాన్ని ఆధునికతతో కలిపి




వినియోగదారులకు మరింత స్టైలిష్ షాపింగ్ అనుభవాన్ని అందించనుంది" అన్నారు. ప్రభుత్వం జి ఎస్ టి తగ్గింపుతో (12 శాతం నుంచి 5 శాతం కు) లైఫ్‌స్టైల్ ధరలను తగ్గించింది. దీంతో ఈ పండుగ సీజన్లో కస్టమర్లు మరింత తక్కువ ధరల్లో అధిక విలువను పొందనున్నారు.ప్రస్తుతం లైఫ్‌స్టైల్ దేశవ్యాప్తంగా 56కి పైగా నగరాల్లో 122 స్టోర్లతో పాటు ఆన్లైన్‌లో కూడా విస్తృత సేవలను అందిస్తోంది.

## బతుకమ్మ ఉత్సవాలకు ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దసరా పండు గను పురస్కరించుకుని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో బతుకమ్మ పండుగ సంబరాలకు హజరు కావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మండలి చిన్న యాదవ్ ఆధ్వర్యంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ నాయకులు శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మమత రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి బతుకమ్మ ఉత్స వాలకు హజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జేపి సీ వెంకన్న, మండలి చిన్నయాదవ్, కె.నవీన్ యాదవ్, కేబుల్ రమేష్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, పిట్ల శ్రీనివాస్, జంగరాజు, మేరు శ్రీధర్, వహీద్, పిట్ల రాంబాబు, లక్ష్మణ్, మహిళా నాయకురాలు కవిత, మాధవి, రజిని, జోతి, సుజాత,సున్నధం తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది మంది ప్రముఖులకు పరిషత్తు ధర్మనిధి పురస్కారాల ప్రదానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో విశేష కృషి అందించిన తొమ్మిది మంది ప్రముఖులకు తెలంగాణ సారస్వత పరిషత్తు గురువారం సాయంత్రం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన ఉత్సవంలో ధర్మనిధి సాహితీ పురస్కారాలను ప్రదానం చేసింది. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభకు అధ్యక్షత వహించి పురస్కార సమ్మాన్యులను ఐదు వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. పురస్కారాలకు నిధిని నెలకొల్పిన సాహితీవేత్తలు డాక్టర్ చింతపల్లి వసుంధరా రెడ్డి, ఆచార్య పి.సుమతీ నరేంద్ర, బిఎస్ రాములు, ఆచార్య రావికంటి వసునందన్, చిత్రకారులు డాక్టర్ పి. లక్ష్మీరెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామ్మూర్తి అతిథులుగా పాల్గొన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. డాక్టర్ రాయారావు సూర్యప్రకాశరావుకు ఎర్రం రెడ్డి రంగనాయకమ్మ పురస్కారాన్ని, వేముగంటి మురళీకృష్ణకు ఆలూరి బైరాగి పురస్కారాన్ని, డాక్టర్ సంధ్యా విప్లవ్ కు పాకాల యశోదా రెడ్డి పురస్కారాన్ని, 92 వయోవృద్ధులు పింగిలి సుదర్శన్ రెడ్డికి వానమామలై వరదాచార్యుల పురస్కారం, డాక్టర్ సగిలి సుధారాణికి చింతపల్లి వసుంధరా రెడ్డి జానపద విజ్ఞాన పురస్కారం, డాక్టర్ తూర్పు మల్లారెడ్డికి బెజవాడ గోపాల రెడ్డి పురస్కారం, డాక్టర్ సాగి కమలాకర శర్మకు డాక్టర్ దివాకర్ల వెంకటావధాని పురస్కారం, కందుకూరి అంజయ్యకు డాక్టర్ రావి కంటి వసునందన్ పురస్కారం, మ్యాకం రవికుమార్ కు బి.ఎస్. రాములు యువ సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. పురస్కార గ్రహీతలు స్పందన ప్రసంగాలు చేశారు

# తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలి

### తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయడానికి పలు సంస్కృతిక సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శ్రీ శాంతి క్రిష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విశ్వకళా వైభవం పేరిట 1113వ అంతర్జాతీయ సాంస్కృతిక సంబుర మహోత్సవాలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వరంగల్ జిల్లాలోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో 1985వ సంవత్సరంలో ప్రారంభించి వివిధ రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శాంతి కృష్ణ మాట్లాడుతూ.. శాంతికృష్ణ సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి వైద్య సేవలు అందించిన డా.కె. సుందర తిరుమల చార్యులుకు జీవిత సాఫల్య పురస్కారంతో పాటు జిల్లా మెజిస్ట్రేట్ బ్రహ్మశ్రీ ఇ. వెంకటాచార్యులు, బ్రహ్మశ్రీ ఎ. పద్మాచార్యులకు శాంతి క్రిష్ణ సేవా సమితి ఆత్మీయ పురస్కారాలు ప్రధానం చేశారు.

# మహిళల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పర్వత్నగర్ యుపిహెచ్సి సెంటర్లో మహిళా ఆరోగ్య శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలికల్లో రక్తహీణత గుర్తించి పౌష్టిక ఆహారం, మందులు అందించాలని కోరారు. ప్రతి ఒక్క మహిళా వైద్య పరీక్షలు తప్పనిసిరగా చేయించుకోవాలని అన్నారు. ముఖ్యంగా నేత్ర పరీక్షలు, రక్తపోటు, చక్కెర, దంత పరీక్షలు, నోటి, రొమ్ము మరియు గర్భాశయ ముఖద్వారా, కాన్సర్ పరీక్షలు టీబీ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, పర్వత్నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాహిద్ షరీఫ్ బాబా, బొల్లి శ్రీనివాసరావు, కళ్యాణ్ నాయక్, రాము యాదవ్, మధుచారి, బ్రహ్మ, బద్రి నాయక్, యోగి, కమ్మరి శ్రీనివాస్, రేవతి తదితరులు పాల్గొన్నారు.



కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.టీమ్ ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్రెడ్డి ప్రభుత్వ విప్, మాజీమంత్రి పట్నం మహేందర్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి వి.టీమ్ తరుపున షీల్డ్ బహుకరించారు.
తమ ఆహ్వానాన్ని మన్నించి గణేష్ నవరాత్రోత్సవాలకు విచ్చేసినందుకు మస్తాన్రెడ్డి ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో వి.టీమ్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రమేశ్ ఆచారి పాల్గొన్నారు. –అల్లాపూర్, మేజర్న్యూస్



తిరుమల తిరుపతి దేవస్తానం (టీటీడీ) లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్గా, హైదరాబాద్ హిమాయత్ నగర్ టీటీడీ టెంపుల్ చైర్మన్గా తెలంగాణ జనసేన అధ్యక్షుడు శంకర్గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పండ్లు బహుకరించి, సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె.కాశీనాథ్ చారి, వై.బలరాంరెడ్డి, కృష్ణారెడ్డి, ఎండి యూసుఫ్, ఇసాక్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. – అల్లాపూర్, మేజర్న్యూస్

## పోరాటం కమ్యూనిస్టులదైతే ఆర్భాటం బీజేపీదా?

మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన విరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బీజేపీకి సంబంధం ఏమిటని, పోరాటం కమ్యూనిస్టులదైతే ఆర్భాటం బీజేపీదా అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ విమర్శించారు. గురువారం రాత్రి మండలంలోని తిప్పాయిగూడ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యతో కలిసి భూపాల్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాయుధ పోరాటంలో మచ్చుకైనా కనిపించని మతోన్మాదులు ఆ పోరాటానికి వారసులమంటూ సభలు పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. 1913లో హిందూ మహాసభ, 1952లో ఆర్ఎస్ఎస్, 1951లో జనసంఘ్ ఏర్పడితే ఆ పోరాటం జరిగిన కాలంలో మీరెందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. నిజాం తెలుగు మాట్లాడకూడదని ఉర్దూ మాత్రమే ఉండాలని చెప్పినట్లు గానే నేడు బీజేపీ కూడా హిందీ మాత్రమే మాట్లాడాలని మాతృభాష మాట్లాడకూడదని చెబుతున్నారని ఆరోపించారు. ★ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. నిజాం నవాబుకు తాబేదారులుగా ఉన్న దొరలు, భూస్వాములు పటేల్, పట్వారీలు జాకీర్దారులు, జమీందారులు పేదలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారిపైన దౌర్జనాలు చేస్తూ విపరీతమైన పనులను మోపడంతో వాటిని సహించలేక ప్రజల్లో తిరుగుబాటు వచ్చి కమ్యూనిస్టుల నాయకత్వంలో సంఘాలను ఏర్పాటు చేసుకొని కుల, మత ప్రాంతాలకు అతీతంగా దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి 3వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేవారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, గోరెంకల నర్సింహ, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, మహిళా నాయకురాలు గోరెంకల కృష్ణవేణి, డివైఎఫ్ఐ నాయకులు ఒగ్గు ప్రభాకర్, బాలకృష్ణ, సత్తయ్య, ఐలయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జూడో పోటీలకు హైదరాబాద్ వేదిక




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణలో జూడోకు మరింత ఆదరణ లభిస్తోంది. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేడు కే.వి.ఆర్. ఇండోర్ స్టేడియంలో నవంబరు 3 నుండి 7 వరకు జరగనున్న సబ్ జూనియర్ నేషనల్ జూడో చాంపియన్షిప్ (బాయ్స్ %ఓ% గర్ల్స్) 2025 పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, జూడో అసోసియేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, అధ్యక్షులు బి. కైలాస్ యాదవ్, ఉపాధ్యక్షులు జి. రమాదేవి, జి. రామ్లక్ష్మణ్, కోశాధికారి రవీందర్, టెక్నికల్ కమిటీ చైర్మన్ సి.హెచ్. రాము తదితరులు పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ, "సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక విధానాల వల్ల అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలు హైదరాబాద్లో నిర్వహించేందుకు జాతీయ ఫెడరేషన్లు ముందుకు వస్తున్నాయి. ఒలింపిక్ క్రీడ అయిన జూడోకు తెలంగాణలో విశేష ఆదరణ ఉంది. ఈ పోటీల వలన ఔత్సాహిక క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం రేకెత్తుతుంది" అని అన్నారు.

## వంశీ ఏఎన్ఆర్ గ్లోబల్ ఫిల్మ్ జర్నలిస్టు అవార్డులు ప్రదానం..




ముషీరాబాద్,మేజర్న్యూస్ :డా.అక్కినేని నాగేశ్వరరావు 102వ జయంతిని పురస్కరించుకుని ఫిల్మ్ జర్నలిస్టులకు వంశీ సంస్థ అవార్డులను ప్రదానం చేసింది. డా.పాలకోడేటి సత్యనారాయణరావు సీనియర్ జర్నలిస్టు ఈటీవీ, యు. వినా యకరావు సీనియర్ జర్నలిస్టు ఆంధ్రజ్యోతి, ప్రభు సుమాన్ టీవీ జర్నలిస్టు-ఫిల్మ్ జర్నలిస్టులకు వంశీ-ఏఎన్ఆర్ గ్లోబల్ ఫిల్మ్ జర్నలిస్టు అవార్డు-2025 ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం వంశీ ఆర్ట్ థియేటర్స్ , (ఇంట ర్నేషనల్)ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలోన నిర్వహించారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస డా.జి.రాధారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డా.వంశీరామరాజు, తెన్నేటిసుధాదేవి ఈ వేడుకను నిర్వహించారు.ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు సభాధ్యక్షత వహించారు. దైవజ్ఞశర్మ పాల్గొన్నారు.శైలజ సుంకరవల్లి వంశీ మేనేజింగ్ ట్రస్టీ సభను సమన్వయం చేసారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి నటుగురికి గాయాలు

తలకొండపల్లి, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 19) : ట్రాక్టర్ బోల్తాపడి ఒక వ్యక్తి మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయిన ఘటన తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం వెల్దండ మండలం కోట్ర గ్రామానికి చెందిన దుద్దుకురి జంగయ్య గత రెండు నెలలుగా మిడ్జిల్ మండల కేంద్రంలో సిమెంట్ ఇటుకల తయారీ పనులకు వెళ్తుండేవాడు. శుక్రవారం జంగయ్య తనతో పాటు నలుగురు కూలీలతో సిమెంటు ఇటుకలను ఒక ట్రాక్టర్లో లోడు చేసుకొని మాధాయిపల్లి గ్రామానికి వస్తుండగా మాధాయిపల్లి గ్రామ సమీపంలో అదుపతప్పి ట్రాక్టర్ ట్రాలీ బోల్తపడటంతో జంగయ్య తలకు బలమైన రక్త గాయం అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురికి రక్తగాయాలు అయ్యాయి. మృతుడు జంగయ్య కుమారుని ఫిర్యాదు మెరకు ట్రాక్టరుని నిర్లక్ష్యంగా నడిపిన వారనాసి రాములపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 19):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండటం గమనించిన ఆమె, వెంటనే మున్సిపల్ అధికారులు, డీఈ తదితరులను అక్కడికే పిలిపించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## శిల్పారామంలోమై హ్యాండ్లూమ్ మై ప్రైడ్ మేళా ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డెవలప్మెంట్ అఫ్ కమిషనర్ , మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, వీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో హత్కర్ గా మేళ ( స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో) మై హ్యాండ్లూమ్ మై ప్రైడ్ మేళా ను శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈనెల 19 నుంచి అక్టోబర్ 02 వ తేదీ వరకు కొనసాగే ఈ మేళాలో చేనేత, హస్తకళాకారులు తమ ఉత్పత్తులను వినియోగదారులకు సరసమైన ధరలకు అందించనున్నారు. ఈ మేళాలో 19 రాష్ట్రాలకు చెందిన చేనేత హస్తకళా ఉత్పత్తులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవెర్స్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## చీర కట్టుకు భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం : తెలంగాణా వేర్ హౌసింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే. లక్ష్మి

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సంస్కృతి-సాంప్రదాయాలలో మహిళల చీరకట్టుకు ప్రత్యేక స్థానం ఉందని, మన చేనేతకళలను ప్రోత్సహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐఏఎస్ అధికారిణి, తెలంగాణా వేర్ హౌసింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే. లక్ష్మి అన్నారు. శుక్రవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయినిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఆధ్వర్యంలో చేనేతకళలను ప్రోత్సహించేందుకు మహిళలను నారీమణి-2025 పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను ఆమె నగర ఎంటప్రినర్ శైలజారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. చేనేతకారుల ఉత్పత్తులను మరింత ఆదరణ రావాలని, మహిళలు చేనేతవస్త్రాలను ధరించి మన భారతీయ వైభవాన్ని భావితరాలకు అందించేలా చేయాలని కోరారు. మహిళలకు నారీమణి పేరిట చేనేతకు దగ్గర చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఇండియన్ సిల్కాగ్యాలరీ నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావుల కృషిని అభినందించారు. చేనేతకారుల ప్రోత్సాహానికి మహిళలకు నారీమణి పేరిట నిర్వహిస్తున్న




కార్యక్రమంలో అందరూ భాగస్వాములవ్వాలని నిర్వాహకులు కోరారు. సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ సిల్క్ ఎగ్జిబిషన్ ఈనెల 23 వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్ అండ్ గ్లోస్కిన్ క్లినిక్ వార్షికోత్సవం వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్ అండ్ గ్లోస్కిన్ క్లినిక్ కొంపల్లి బ్రాంచ్ లో మొదటి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్ అండ్ గ్లోస్కిన్ క్లినిక్ కస్టమర్లకు మంచి సేవలు అందిస్తూ, మునుముందు మరింత దినదిన అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో ఉత్తమ సేవలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్ అండ్ గ్లోస్కిన్ క్లినిక్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ శరణ్ వెల్ జే మాట్లాడుతూ ఈ క్లినిక్ మొదటి వార్షికోత్సవం అనేది కేవలం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ఆనందం మాత్రమే కాదని, మా తలుపు తట్టిన ప్రతి కస్టమర్ చిరునవ్వులు, విశ్వాసం, ఆత్మవిశ్వాసాన్ని జరుపుకునే వేడుక కూడా అన్నారు. మా కస్టమర్లు, ఫ్రాంచైజీ భాగస్వాములు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ నమ్మకం మాకు ఎంతో శక్తిని ఇస్తుందన్నారు. అనంతరం ఫ్రాంచైజీ భాగస్వాములు హరిన్యా గౌని, శ్రీధర్ పురుషోత్తం మాట్లాడుతూ కేవలం ఒక ఏడాదిలో ఎంతో మంది జీవితాలను స్పృశించగలిగామన్నారు. ఇది ఎంతో సంతృప్తికరమైన ప్రయాణం అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 100కు పైగా క్లినిక్‌లు కలిగి ఉంది. అంతర్జాతీయంగా కూడా విస్తరిస్తోంది. అత్యాధునిక సాంకేతికత యూఎస్ ఎఫ్ డీ ఏ ఆమోదం పొందిన చికిత్సలు, నిపుణులైన వైద్య బృందం సమన్వయంతో ఈ బ్రాండ్ ఆత్మవిశ్వాసం, అందాన్ని అందించడంలో ముందుందని తెలిపారు.

## న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయి రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరం : నాంపల్లి బార్ అసోసియేషన్



సోమాజిగూడ,/మేజర్ న్యూస్: న్యాయవాదుల రక్షణ ప్రభుత్వాల బాధ్యత అని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న న్యాయవాదులకే రక్షణ కరువవుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుండటం తమకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఈ సంఘటనలు న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న వారికి తీవ్ర నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. తాజాగా మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిషోర్, ప్రధాన కార్యదర్శి రమణ గౌడ్ మాట్లాడుతూ “దాడులను అరికట్టే విషయంలో ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనీ ప్రశ్నించారు ....? ఇలాంటి వరుస ఘటనలు న్యాయవాద వృత్తిని క్లిష్టం చేస్తున్నాయన్నారు. న్యాయవాద కుటుంబ సభ్యులు కూడా ఈ దాడుల మూలంగా తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారన్నారు. తాము ఈ దాడులకు భయపడేది లేదుగాని, ఈ పరిస్థితులు ఏ మాత్రం అంగీకారయోగ్యం కావు” అని వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకొని న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో తమ హక్కుల కోసం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమం లో బార్ అసోసియేషన్ సభ్యుల తో పాటు న్యాయవాదులు నాగేందర్ , గంప వెంకటేశం, నరేంద్రుల అమర్ గుప్త, హనీఫ్ ఖాన్, రవీందర్ , చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు దయానందం(హిందీ) ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు లీలారాణి మాట్లాడుతూ.... విద్యార్థులు హిందీ పీరియడ్‌లో విద్యార్థులందరూ హిందీ భాషలోనే మాట్లాడేలా చూడాలని, విద్యార్థులకు హిందీ ప్రాధాన్యత వివరించారు. ఈకార్యక్రమంలో సీఆర్పీ శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# విజయవంతమైన వైద్య శిబిరం




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతంగా ముగిసినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా లకు మధుమేహ, రక్తపోటు, క్యాన్సర్, టిబి, దంత, కంటి, మాతాశిశు సంరక్షణ, రక్తహీనత లపై వైద్యులు మైమున బేగం, మంజులదేవి లు అవగాహన కల్పించారు. శిబిరంలో 241 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఆమని, శ్రీజ, ఆదిత్య, గాయత్రి, ప్రతిష్, అతుల్ దాస్, ఖురేషి, జయశ్రీ, రచన సింగ్, విజయ లక్ష్మి, ఎం పి హెచ్ ఓ తిరుపతి రెడ్డి, హెచ్‌ఈఓ లు రవి కుమార్ , చంద్ర శేఖర్ ఆప్థలమిక్, చంద్ర శేఖర్ రెడ్డి, డిపిఎమ్ఓ నాగేశ్వరి, సూపర్వైజర్లు యేసు మణి, సునీత, అలివేలు, వేణు, శ్రీను, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం

- బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు
- జెండా ఊపి బస్సును ప్రారంభించిన అందేలా శ్రీరాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలకు చేయాల్సింది చాలా ఉందని, ఇది ప్రారంభం మాత్రమేనని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామానికి ఆరు సంవత్సరాల తర్వాత బస్సు సేవలు ప్రారంభం అయ్యాయని, దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు శుక్రవారం అందేలా శ్రీరాములు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకొని నూతనంగా ప్రారంభమైన బస్సుకు డ్రైవర్, కండక్టర్, గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాషాయ జెండాను ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ. సమస్యలను విన్నప్పుడు స్పందించడమే తన బాధ్యత అని అన్నారు. సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలు గత ఆరు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సు లోపాన్ని గుర్తించి, దీనికి పరిష్కారం చూపడం తన కర్తవ్యం అని అన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని గ్రామ అభివృద్ధి కోసం చాలా చేయాల్సి ఉందని పేర్కొన్నారు. బస్సు ప్రారంభం వలన స్థానికులు, విద్యార్థులు, మహిళలు తమ రాకపోగల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతమైన రవాణా పొందగలుగుతారని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ. ఈ కీలక అడుగుకు మార్గం సిద్ధం చేసిన అందేలా శ్రీరాములుకి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన నిరంతర కృషి, ప్రజా అవసరాల పట్ల చూపిన నిబద్ధత కలంగా నేడు సుల్తాన్ పూర్ ప్రజలకు నూతన బస్సు సేవలు ప్రారంభమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీని యర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగాపతి నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, రఘు నాయక్, చైతన్య, సుల్తాన్ పూర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.